## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.16-04-2010 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,          సెక్రటరీ,
విజయవాడ, తేది: 08-04-2010.          విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/1- ది.4-2-2010 గురువారం మరియు ది.5-2-2010 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన సాధారణ మరియు ది.3-3-2010 బుధవారము గం.11.00లకు జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/2- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3- విజయవాడ సబ్-కలెక్టర్ గారు వారి లేఖ నెం.A8-2431/2008, తేది.04-01-2009లో మొగల్రాజపురం, వార్డు నెం.11, బ్లాకు నెం.4, ఎన్.టి.ఎస్.నెం.94లో గల య.0.25 సెంట్లు స్థలమును APSPDCL (ఎలక్ట్రిసిటీ) వారికి 33/11 KV సబ్-స్టేషన్ నిర్మించుకొనుటకు సదరు భూమి బదలాయింపుకు అనుమతి కోరియున్నారు. సదరు ఎన్.టి.ఎస్.నెం.94లో మొత్తము స్థలము 918.00 చ.గజములు నగరపాలక సంస్థ వారి స్వాధీనములో ఓపెన్ స్పేసుగా ఉన్నది మరియు సదరు స్థలములో పార్కును అభివృద్ధి చేయడమైనది. తదుపరి సూపరింటెండింగ్ యింజనీరు (ఆపరేషన్), APSPDCL వారు వారి లేఖ నెం.SE/739/2009, తేది.29-07-2009లో మొగల్రాజపురం ఏరియాలో వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు కెనాల్ బ్యాంక్ సైటు అనగా ఎన్.టి.ఎస్.నెం.94లో గల స్థలమును, మరియు మధురానగర్ వాటర్ ట్యాంక్ వార్డు నెం.14, ప్లాటు నెం.29, న్యూ టౌన్ సర్వే నెం.1/Partలో గల స్థలమును 33/11 KV సబ్-స్టేషన్స్ నిర్మించుకొనుటకు కేటాయించవలసినదిగా కోరినారు. అందుకుగాను ఈ ఆఫీసు లేఖ జి2-101506/2009, తేది19-08-2009 గల లేఖలో వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు కెనాల్ బ్యాంక్ సైటు అనగా ఎన్.టి.ఎస్.నెం.94లో గల 918.00 చ.గజముల స్థలమును ఈ క్రింది నిబంధనలకు లోబడి కేటాయించబడునని సూపరింటెండింగ్ యింజనీరు, APSPDCL వారికి వ్రాయడమైనది.

1. కేటాయించబడు స్థలము చుట్టూ కాంపౌండు వాల్ వారే నిర్మించుట.
2. సదరు సైటు కాస్టు ఒక గజమునకు రూ.14,000/-లు చొప్పున 918.00 చ.గజములకు గాను రూ.1,28,52,000/-లు నగరపాలక సంస్థకు చెల్లించుట.

(లేదా)

3. రూ.1,28,52,000/-లకు సరిపడు నగరపాలక సంస్థ వారి ఎలక్ట్రికల్ బిల్లులు అడ్జస్ట్‌మెంట్ చేయుట.

కానీ సూపరింటెండింగ్ యింజనీరు, APSPDCL, విజయవాడ వారు వారి లేఖ నెం.SE/O/VJA/Tech/SBE-I/F/D.NO.945/2009, తేది.15-09-2009లో మొగల్రాజపురం ఏరియాలో పెరుగుచున్న అవసరముల దృష్ట్యా పవర్ సప్లై చేయుటకు 33/11

KV సబ్-స్టేషన్ నిర్మించుటకు ఎన్.టి.ఎస్. నెం.94లో గల స్థలము 918.00 చ.గజముల స్థలమును ఉచితముగా కేటాయించవలసినదిగా కోరినారు.

కనుక, సదరు వార్డు నెం.11, బ్లాకు నెం.4, ఎన్.టి.ఎస్. నెం.94లో గల 918.00 చ.గజముల స్థలమును APSPDCL వారికి ఉచితముగా కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-101546/2009)

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.248, తేది: 04-02-2010 లందు వాయిదా వేయడమైనది)

4/4- ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు వివిధ ప్రతిపాదనలపై ఈ క్రింద తెలిపిన విధంగా వీధిపేర్లు నామకరణం కొరకు తీర్మానాలు ఆమోదించియున్నారు.

| వ.నెం. | కార్పోరేటర్ పేరు | వీధిపేరు | ట్రాఫిక్ కమిటీ తీర్మానం |
|---|---|---|---|
| 1 | దాసరి దాస్ ప్రకాష్, 16వ డివిజన్ | చలసాని నగర్, రాణిగారి తోటలోని రాధకృష్ణమూర్తి వీధి నుండి బాలస్వామి విధి వరకు వున్న క్రాస్ రోడ్డుకు మేడిబోయిన గంగయ్య వీధి గా నామకరణం. | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.55 ది.25.3.10 |
| 2 | దాసరి దాస్ ప్రకాష్, 16వ డివిజన్ | రాణిగారితోటలోని D.NO.41-28/8-1 నుండి 41-28/8-115 వరకు గల రోడ్డుకు షేక్ మాబూ సుభాని వీధిగా నామకరణం. | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.56 ది.25.3.10 |
| 3 | దాసరి దాస్ ప్రకాష్, 16వ డివిజన్ | రాణీగారితోటలోని D.No.41-28/6-1 నుండి 41-28/6-121 వరకు గల వీధికి అంబడిపూడి చిన్న పాతపాటివీధిగా నామకరణం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.57 ది.25.3.10 |
| 4 | సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటి మేయర్ మరియు 18వ డివిజన్ | 18వ డివిజన్ నెహ్రూనగర్ మొదటి క్రాస్ రోడ్డు డోర్ నెం.36-7-9 నుండి 36-9-11 వరకు గల రోడ్డుకు మున్నంగి జైపాల్ వీధిగా నామకరణం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.58 ది.25.3.10 |
| 5 | కోగంటి విమల కుమారి, 13వ డివిజన్ | M.G.రోడ్డు నుండి రైల్వే రిజర్వేషన్ మీదగా చలసాని అజాద్ కుమార్ ఇంటివద్దకు వెళ్ళు రహదారికి చలసాని శ్రీమన్నారాయణ వీధిగా నామకరణం. | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.64 ది.25.3.10 |
| 6 | కోగంటి విమల కుమారి, 13వ డివిజన్ | పటమటలంక లోని నేతాజీ రోడ్డు నుండి 40-25-17/11 వరకు గల అంతర్గత రోడ్డునకు శ్రీ కుదరవల్లి శ్రీరామమూర్తి వీధిగా నామకరణం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.67 ది.25.3.10 |
| 7 | వీరమాచనేని లలిత, 42వ డివిజన్ | దుర్గాపురంలోని సుందర్ నగర్ డోర్ నెం.24-28-22/3 వీధికి నీలం పాండురంగారావు వీధిగా నామకరణం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.68 ది.25.3.10 |
| 8 | బి.ఎన్.ఎస్.వి జానారెడ్డి, 56వ డివిజన్ | 56వ డివిజన్ ప్రశాంతి నగర్ మెయిన్ రోడ్డుకి అవ్వా వెంకట అప్పారావు వీధిగా నామకరణం. | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.69 ది.25.3.10 |
| 9 | దోనేపూడి శంకర్, 49వ డివిజన్ | కృష్ణలంకలోని 41-5-30 నుండి 41-20/1-51 నుండి 41-20/8-16 వరకు గల మెయిన్ వీధికి దోనేపూడి వారి వీధిగా నామకరణం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.75 ది.25.3.10 |
| 10 | వెంకట సత్యనారాయణ, 1వ డివిజన్ | రాంగోపాల్ థియేటర్ వెనుక డోర్ నెం.44-14-9 నుండి 44-14-24 వరకు గల రోడ్డుకు సోనియా వీధిగా నామకరణం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ తీర్మానం నెం.76 ది.25.3.10 |

| | | | |
|---|---|---|---|
| 11 | శ్రీ జి.కోటేశరరావు,<br>29వ డివిజన్ కార్పొరేటర్ | విద్యాధరపురం లేబర్ కాలనీలోని రామరాజ్యనగర్ ప్రసూతి వైద్యశాలకు శ్రీమతి చలసాని రత్నకుమారి ప్రసూతి వైద్యశాలగా నామకరణం చేయుట గురించి. | 14/15 ది.18.8.09<br>File No.<br>Rc.G1-109605/10 |
| 12 | శ్రీ సిరిపురపు పిలిఫ్స్ గ్రిటన్,<br>డిప్యూటీ మేయర్ | 18వ డివిజన్ లోని నెహ్రూనగర్ లోని డోర్ నెం.36-9-1/1 నుండి 36-7-10 వరకు గల రోడ్డుకు పాతూరి ఐజాక్ వీధిగా నామకరణం చేయుట గురించి. | 9/50 ది.30.1.10 |
| 13 | శ్రీమతి కోగంటి<br>విమలకుమారి,<br>13వ డివిజన్ కార్పొరేటర్ | మధర్ తెరిస్సా విగ్రహం నుండి నారాయణ కాలేజి రోడ్డునకు శ్రీ కోనేరు లక్ష్మయ్య రోడ్డుగా నామకరణం చేయుట గురించి. | 3/44 ది.30.1.10 |
| 14 | శ్రీ కలపాల అంబేద్కర్,<br>3వ డివిజన్ కార్పొరేటర్ | 3వ డివిజన్ లోని వెటర్నరీ కాలనీ 2వ క్రాస్ రోడ్డు మొదటి నుండి చివరి వరకు గల రోడ్డునకు శ్రీ సంగా నరసింహారావు మార్గ్ గా నామకరణం చేయుట గురించి | 10/38 ది.10.11.09 |
| 15 | శ్రీ Y.చలపతిరావు,<br>26వ డివిజన్ కార్పొరేటర్ | 26వ డివిజన్ నందు అండమాని బ్రహ్మయ్య వీధి నందు బోసుబొమ్మనుండి పడమర రోడ్డు R.T.C.వర్క్ షాపు రోడ్డు వరకు డోర్ నెం.1-4/1-4 నుండి 1-4/1-160 వరకు గల ఉన్న రోడ్డునకు టమటం వారి వీధిగా నామకరణం చేయుట గురించి | 6/7 ది.18.8.09 |
| 16 | శ్రీ సిరిపురపు పిలిఫ్స్ గ్రిటన్,<br>డిప్యూటీ మేయర్ | 18వ డివిజన్ లోని సిద్ధార్థనగర్ 1వ రోడ్డులో డోర్ నెం.60-4-1 నుండి 60-4-8 వరకు గల రోడ్డునకు కీ.శే.గా.బోయపాటి నాగేశ్వరరావు వీధిగా నామకరణం చేయుట గురించి. | 5/46 ది.30.1.10 |
| 17 | శ్రీ సిరిపురపు పిలిఫ్స్ గ్రిటన్,<br>డిప్యూటీ మేయర్ | 18వ డివిజన్ లోని సిద్ధార్థనగర్ 2వ రోడ్డులో డోర్ నెం.60-5-1 నుండి 60-5-3 వరకు గల రోడ్డునకు శ్రీ కీ.శే. గద్దెవెంకట రత్నం వీధిగా నామకరణం చేయుట గురించి. | 6/47 ది.30.1.10 |
| 18 | శ్రీ కలపాల అంబేద్కర్,<br>3వ డివిజన్ కార్పొరేటర్ | స్థానిక సిద్దార్థ కళాశాల వద్ద గల మధర్ థెరిస్సా విగ్రహం నుండి ఏలూరు రోడ్డు క్రాసింగ్ వరకు గల రోడ్డునకు కీ.శే. శ్రీ దేవినేని మురళీ రోడ్డుగా నామకరణం చేయుట గురించి. | 3/44 ది.30.1.10 |
| 19 | శ్రీమతి వల్లూరు ఉషారాణి,<br>8వ డివిజన్ కార్పొరేటర్ | గాయత్రినగర్ లోని ఎవ రోడ్డుకు డోర్ నెం.59-8/1-3/1 నుండి 59-8/1-8 వరకు గల రోడ్డునకు మెహర్ బాబా మార్గము అని నామకరణం చేయుట గురించి. | 5/23, 27.10.09 |
| 20 | శ్రీ కలపాల అంబేద్కర్,<br>3వ డివిజన్ కార్పొరేటర్ | రామలింగేశ్వర నగర్లోని సీతమ్మ పరందామయ్య కాలనీలోని రెండవ రోడ్డునకు మల్లవల్లి పట్టబిరామయ్య వీధిగా నామకరణం చేయుట గురించి. | 13/14 ది.18.8.09 |
| 21 | శ్రీమతి కోగంటి<br>విమలకుమారి,<br>13వ డివిజన్ కార్పొరేటర్ | చంద్రమౌళీపురం మెయిన్ రోడ్డునకు శ్రీ చలసాని శ్రీమన్నారాయణ మూర్తి రోడ్డుగా నామకరణం చేయుట గురించి. | 11/12 ది.18.8.09. |

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పొరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవ్వరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధిపేర్లు నామకరణం చేయుటపై ఈ క్రింది అంశములను పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరకు వుంచడమైనది.

1. సదరు వ్యక్తులు విజయవాడ నగర ప్రజలకు చేసిన సేవలు.

2. సదరు వీధిపేర్లు పై ఏమైనా ఫిర్యాదులు స్థానిక ప్రజలనుండి వచ్చినవా అనే అంశము.
3. సదరు కార్పోరేటర్ గారికి ఏదైనా రక్త సంబంధం వారితో వున్నదా అనే అంశము.
4. సదరు వీధికి అప్పటికే వీధి పేరు నామకరణం కొరకు గతంలో కౌన్సిల్ వారిచే ఆమోదించబడి నోటిపై చేయబడినదా అనే అంశము.

(ఆర్.సి.జి7-108577/10)

5/5- శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ డివిజన్ కార్పోరేటర్ గారు 38వ డివిజన్‌లోని హనుమంతరాయ మార్కెట్ సముదాయములో కొత్తగా నిర్మించిన కూరగాయల వ్యాపరస్తుల ప్లాట్‌ఫారాల మార్కెట్ సముదాయమునకు ప్రముఖ సంఘసేవకులు, పారిశ్రామికవేత్త అయిన కీ.శే. దావాల రాజారావు పేరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించివున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.62 ది.25.3.10గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

కావున 38వ డివిజన్ లోని హనుమంతరాయ మార్కెట్ సముదాయంలోని కొత్తగా నిర్మించిన ప్లాట్ ఫారం మార్కెట్ సముదాయంనకు కీ.శే. దావాల రాజారావు కూరగాయల మార్కెట్ గా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-116355/10)

6/6- శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ డివిజన్ కార్పోరేటర్ గారు 36వ డివిజన్‌లో స్కావెంజర్స్ కాలనీగా పిలువబడుచున్న ఏరియాకు డా.బి.ఆర్.అంబేద్కర్ హిల్ ఏరియాగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.1/2 ది.18.8.09 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

కావున ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు ఆమోదించిన విధంగా 36వ డివిజన్‌లోని స్కావెంజర్స్ కాలనీగా పిలువబడుచున్న ఏరియాకు డా. బి.ఆర్.అంబేద్కర్ హిల్ ఏరియాగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-117627/10)

7/7- శ్రీ మల్లాది విష్ణు, M.L.A., విజయవాడ సెంట్రల్ వారు తమ లేఖలో అజిత్‌సింగ్ నగర్ పాయకాపురం కండ్రిక ఏరియాలలోని నివాసుల నూజివీడు రోడ్డులో పైపుల రోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేయుచున్న సర్కిల్‌లో కీ.శే. డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకుగాను 10 x 10 అడుగుల స్థలము కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారు ది.25-3-10, నెం.54 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై సదరు విగ్రహం ప్రతిపాదించిన స్థలము చూపు సైట్ ప్లాను రూపొందించడమైనది. సదరు విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.55, ది.8-4-2003 ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

కావున పైపుల రోడ్డు జంక్షన్‌లో కీ.శే. డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి విగ్రహాన్ని ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.54, ది: 25-3-2010 గల తీర్మానములో ఆమోదించిన విధంగా జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల కమిటీ ఆమోదమునకు లోబడి అనుమతి మంజూరు చేయుటకు మరియు విగ్రహం ఏర్పాటుకుగాను 10 x 10 అడుగుల స్థలము కేటాయించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-116024/10).

8/8- శ్రీ వెంకట సత్యనారాయణ, 1వ డివిజన్ కార్పోరేటర్ తన దరఖాస్తులో కీశే. డా॥వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి కాంశ్య విగ్రహమును కృష్ణలంక జాతీయ రహదారిపై వారధి వద్ద ఏర్పాటుకు మాజీ మంత్రివర్యులు శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారు తన స్వంత ఖర్చులతో విగ్రహమును ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, ప్రతిపాదించిన కీశే. డా॥వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి విగ్రహం స్థలము కృష్ణలంక నేషనల్ హైవే వారధి వద్ద వున్న సర్కిల్ నందు స్కెచ్‌లో చూపిన విధంగా వున్నది. విగ్రహాల ఏర్పాటుపై ప్రభుత్వం వారు జారీ చేసిన జి.ఓ. నెం.55, ది: 8-4-03 ప్రకారం జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

కావున కృష్ణలంక జాతీయ రహదారి వారధి వద్ద వున్న సర్కిల్‌లో లేటు డా॥వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి కాంశ్య విగ్రహం ఏర్పాటు చేయుటపై జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం కొరకు ప్రతిపాదన పంపుటపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారి ముందుంచగా ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.61, ది: 25-3-10 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

కావున కృష్ణలంక జాతీయ రహదారి వారధి వద్ద వున్న సర్కిల్‌లో లేటు డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి కాంశ్య విగ్రహం ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదము కొరకు ప్రతిపాదన పంపుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-107915/10).

9/9- శ్రీ డి.వి.రమణ బాబు, 31వ డివిజన్ కార్పోరేటర్ ది.26-10-09 గల ప్రతిపాదనలో 31వ డివిజన్ కె.ఎల్. రావు నగర్‌లోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలుకు పడమర వైపు ఖాళీ స్థలములో నిర్మించిన వ్యాయామ శాల రూమ్‌నకు మైనారిటీల సంక్షేమానికి యువకుల అభ్యున్నతికి కృషి చేసిన షేక్ మౌలాలి నగరపాలక సంస్థ వ్యాయామ శాలగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.7/35, ది10-11-09 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

కావున కె.ఎల్.రావు నగర్‌లోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలుకు పడమర వైపు ఖాళీ స్థలములో నిర్మించిన వ్యాయామ శాల రూమ్‌నకు షేక్ మౌలాలీ నగరపాలక సంస్థ వ్యాయామ శాలగా నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-107431/10).

10/10- అధ్యక్షులు, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ (రిజిష్టర్డ్) విజయవాడ వారు తెలుగువానిగా పుట్టి అంతర్జాతీయ కవిగా పేరు పొందిన మహాకవి "శ్రీశ్రీ" (శ్రీ రంగం శ్రీనివాస రావు) శత జయంతి సందర్భముగా మహాకవి "శ్రీశ్రీ" విగ్రహాన్ని తమ సంస్థచే తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో స్థాపించుటకు స్థలం కేటాయించవలసినదిగా కోరి ఉన్నారు.

శ్రీ మల్లాది విష్ణు, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ వారు ది.10-2-2010 గల తమ లేఖలో అధ్యక్షులు, ఎక్స్‌రే సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ వారి దరఖాస్తును జతపరచి పంపుచూ ప్రతిపాదనను కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియజేయునది గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.109, ది.29-06-1995లో శ్రీ గుడిపాటి వెంకటాచలం గారి విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం లోపలి భాగములో ఏర్పాటుకు అనుమతిస్తూ, రాబోయే కాలంలో దివంగతులైన ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక, సాహిత్యవేత్తలు, తత్వ శాస్త్రవేత్తలు, చారిత్రక పురుషుల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు ఆయా సంస్థల, వ్యక్తుల నుండి ప్రతిపాదనలు వచ్చిన యెడల కౌన్సిల్ పరిశీలించిన పిమ్మట పైన పేర్కొన్న స్థలంలో ఏర్పాటుకు తీర్మానించి ఉన్నారు.

సదరు తీర్మానం ప్రకారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం ఆవరణలో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయబడినవి. అధ్యక్షులు, ఎక్స్‌రే సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ (రిజిష్టర్డ్) విజయవాడ వారు కోరిన విధంగా మహాకవి "శ్రీశ్రీ" గారి విగ్రహాన్ని శ్రీ జంధ్యాల విగ్రహం ప్రక్కన స్కెచ్‌లో చూపిన విధంగా ఏర్పాటు చేయవచ్చును.

కావున, అధ్యక్షులు: ఎక్స్‌రే సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ, విజయవాడ వారు కోరిన విధంగా తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ జంధ్యాల విగ్రహం ప్రక్కన స్కెచ్‌లో చూపిన విధంగా వారి స్వంత ఖర్చులపై మరియు గతములో ఏర్పాటు చేసిన విగ్రహముల ఏర్పాటుకు అనుమతించిన నియమ నిబంధనలకు లోబడి మహాకవి "శ్రీశ్రీ" గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.G7-123799/09).

11/11- గౌరవనీయులైన మేయరు గారు నెం.31/17, ది6-4-10 గల నోటులో 21వ డివిజన్ నందు గల పోలీస్ కంట్రోల్ రూం సర్కిల్‌నకు ఎదురుగా గల ఫ్లై ఓవర్ మొదటి, కుడి ప్రక్కన గల ఐలాండ్ గ్రీనరీ ముందు దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్.రాజశేఖర్ రెడ్డి గారి పూర్తి సైజు విగ్రహము ఏర్పాటు చేయుటకు సదరు ఐలాండ్ గ్రీనరీ ముందు భాగమున స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది విగ్రహాల ఏర్పాటుకు అనుమతి కొరకు ప్రభుత్వం వారి ఉత్తర్వులు నెం.55 ది.8-4-03 ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదము పొందవలసివున్నది.

కావున గౌ. మేయరు గారు కోరిన విధంగా 21వ డివిజన్ పోలీస్ కంట్రోల్ రూం సర్కిల్ ఎదురుగా గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి మొదలు కుడి ప్రక్కన గల గ్రీనరీ ఐలాండ్ నందు కీశే. డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి పూర్తి సైజు విగ్రహం ఏర్పాటుకుగాను ఆమోదం కొరకు జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-117538/10).

12/12- శ్రీమతి వీరమాచనేని లలిత, 43వ డివిజను కార్పోరేటర్ గారు ప్రజల కోరిక మేరకు గవర్నమెంటు మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజి, దుర్గాపురంనకు ఉత్తరం వైపున గల ఖాళీ స్థలము నందు లేటు శ్రీ పర్వతనేని ఉపేంద్ర, మాజీ యూనియన్ మినిష్టరు గారి విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది అనగా సదరు స్థలము గవర్నమెంటు మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజి దుర్గాపురమునకు ఉత్తరం వైపున గల ఖాళీ స్థలము నందు విగ్రహము ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ జిఓ.యం.యస్ నెం.55, తేది: 8-4-03 ప్రకారము అనుమతి పొందవలసియున్నది.

కావున సదరు విగ్రహము ఏర్పాటునకు పై తెల్పిన స్థలము నందు ఏర్పాటుచేయు విషయములో కౌన్సిల్ వారి నిర్ణయము కోరుతూ ఉంచిన ఆఫీసు నోటు చదవటమైనది. (ఆర్.సి.జి2-34764/10) .

13/13- ప్రభుత్వం వారు నెం.5685/కె2/2009 ది.27.3.2010 గల మెమోలో ది.16.2.10న గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కృష్ణా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ చేయుచున్నప్పుడు జరిగిన చర్చలు / నిర్ణయాల రికార్డు పంపుచూ అవసరమయిన ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కోరివున్నారు.

సదరు రివ్యూ అంశములలో విజయవాడ నగరంలో ఓన్ టవున్ మరియు టు టవున్‌లను కలుపుచూ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రతిపాదన సమర్పించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, విజయవాడ నగరంలో I టవున్ మరియు II టవున్‌లను కలుపుచూ నేషనల్ హైవే-5 మరియు విజయవాడ నగరపాలక సంస్థ భాగస్వామ్యముగా 10 కోట్ల వ్యయంతో నిర్మించుటకు ప్రతిపాదన పంపవచ్చును.

కావున విజయవాడ నగరంలోని I టవున్ మరియు II టవున్‌లను కలుపుచూ నేషనల్ హైవే-5 మరియు విజయవాడ నగరపాలక సంస్థ భాగస్వామ్యంగా 10 కోట్ల వ్యయంతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయుటకు ప్రతిపాదన ప్రభుత్వంవారికి సమర్పించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-166181/09)

14/14- కృష్ణాజిల్లా కలెక్టరు గారు వారి లేఖ నెం.E6-3249/2009 తేది 31-10-2009లో అజిత్‌సింగ్ నగర్, విజయవాడలో గల భూమి Ac.28.00లు తాహసిల్దార్ విజయవాడ అర్బన్ గారికి అప్పగించవలసినదిగాను వారు తిరిగి టెక్నికల్ ఎడ్యుకేషను డిపార్టుమెంటు వారికి స్కూల్ ఆఫ్ అర్కిటెక్చర్‌ను స్థాపించుటకు కేటాయించగలరని తెలిపినారు. ఈ స్థలము ఎక్సెల్ ప్లాంటుకు ప్రక్కన వాంబే కాలనీ మెయిన్ రోడ్డునందు కలదు. ఈ స్థలము మినహా అక్కడ అధనముగా స్థలము ఏదీ నగరపాలక సంస్థకు సంబంధించినది లేదు. ఇంకనూ బలహీన వర్గాల వారికి ఇళ్ళు నిర్మాణమునకు నగరపాలక సంస్థ వారికి భూమి అవసరమైవున్నది. బలహీన వర్గాల వారికి ఇళ్ళ నిర్మాణము చేపట్టుటకు, దేవి నగర్, నున్న మరియు గన్నవరం ప్రాంతములో వెదురుపావులూరు గ్రామమునందు భూమి ఎక్వయిరు చేయుటకు ప్రయత్నము చేయగా, భూ స్వాములు అభ్యంతరము చేయుచూ కోర్టులను ఆశ్రయించుచున్నారు. అందువలన ఆయా ప్రాంతములలో భూమి ఎక్వయిరు చేయ లేకుండా వున్నది. ఈ మధ్య కాలములో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు తేది. 28.1.2010న అజిత్‌సింగ్ నగర్‌లో గల స్థలములో షుమారు 3000 బలహీన వర్గాల వారికి గృహ నిర్మాణమునకు శంకుస్థాపన చేసియున్నారు మరియు ప్రభుత్వం వారు నెం.5685/కె2/2009 ది.27.3.10 గల మెమోలో ది.16.2.10న గౌరవనీయులయిన చీఫ్ మినిస్టర్ గారు కృష్ణాజిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ చేయుచున్నప్పుడు జరిగిన చర్చలు / నిర్ణయాల రికార్డు పంపుచూ అవసరమయిన ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కోరివున్నారు.

సదరు రివ్యూ అంశములలో పాలిటెక్నికల్ కాలేజికి చెందిన 10 ఎకరములు భూమి పాయకాపురంలోని 25 ఎకరముల రైల్వేవారి భూమి, అజిత్‌సింగ్ నగర్‌లో నగరపాలక సంస్థకు చెంచిన 28 ఎకరములు భూమి స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్ కాలేజి కొరకు కేటాయించుట గురించి రివ్యూలో చర్చించియున్నారు. అందుపై ప్రభుత్వమువారు మెమో నెం.5686/K2.2009 తేది.23.3.2010 ద్వారా సదరు అంశములపై ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై అజిత్‌సింగ్‌నగర్‌లో నగరపాలక సంస్థకు చెందిన 25 ఎకరముల స్థలము స్కూలు ఆఫ్ ప్లానింగ్ మరియు అర్కిటెక్చర్ కాలేజి వారికి కేటాయించుటకు దానికి ప్రత్యామ్నాయంగా అంతే విలువ గల భూమి JNNURM హౌసింగ్ కొరకు భూసేకరణ విధానం ద్వారా జిల్లా కలెక్టర్/ ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించు షరతుపై కేటాయించవచ్చును.

కావున అజిత్‌సింగ్ నగర్‌లో వున్న నగరపాలక సంస్థకు చెందిన 25 ఎకరముల భూమి స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు అర్కిటెక్చర్ కాలేజీ వారికి కేటాయించుటకు దానికి ప్రత్యామ్నాయంగా అంతే విలువ గల భూమి JNNURM హౌసింగ్ కొరకు భూసేకరణ విధానం ద్వారా జిల్లా కలెక్టర్/ ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థ వారికి కేటాయించు షరతుపై కేటాయించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-166181-1 / 09)

15/15- కృష్ణా జిల్లా కలెక్టరు గారు వారి లేఖ నెం.E6-3249/2009, తేది: 31-10-2009లో అజిత్‌సింగ్ నగర్, విజయవాడలో గల భూమి Ac.28.00లు తాహసిల్దార్, విజయవాడ అర్బన్ గారికి అప్పగించవలసినదిగాను వారు తిరిగి టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వారికి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను స్థాపించుటకు కేటాయించగలరని తెలిపినారు ఈ స్థలము ఎక్సెల్ ప్లాంటుకు ప్రక్కన వాంబే కాలనీ మెయిన్ రోడ్డునందు కలదు. టౌన్‌సర్వేయర్ రిపోర్టునందు ఈ స్థలము N.T.S. No.3, బ్లాకు నెం.15, వార్డు నెం.15 నందు ఎ.10.50 సెంట్లు మాత్రమే వున్నది. ఈ స్థలము మినహా అక్కడ అదనముగా స్థలము ఏదీ నగరపాలక సంస్థకు సంబంధించినది లేదు. ఇంకనూ బలహీన వర్గాల వారికి ఇళ్ళ నిర్మాణమునకు నగరపాలక సంస్థ వారికి భూమి అవసరమైవున్నది. బలహీన వర్గాల వారికి ఇళ్ళ నిర్మాణము చేపట్టుటకు, దేవినగర్, నున్న మరియు గన్నవరం ప్రాంతములలో వెదురుపావులూరు గ్రామమునందు భూమి ఎక్వయిరు చేయుటకు ప్రయత్నము చేయగా, భూస్వాములు అభ్యంతరము చేయుచూ కోర్టులను ఆశ్రయించుచున్నారు. అందువలన ఆయా ప్రాంతములలో భూమి ఎక్వయిరు చేయలేకుండా వున్నది. ఈ వధ్య కాలములో గౌరవ ముఖ్యమంత్రివర్యులు తేది: 28-01-2010న అజిత్‌సింగ్ నగర్‌లో గల స్థలములో షుమారు 3000 బలహీన వర్గాల వారికి గృహ నిర్మాణమునకు శంఖుస్థాపన చేసియున్నారు.

అందుచేత అజిత్‌సింగ్ నగర్‌లో గల స్థలము ఎ.10.50 సెంట్లు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కిటెక్చర్ నిర్మాణము కొరకు కలెక్టరు గారి ఉత్తర్వుల ప్రకారము తహసిల్దార్ అర్బన్‌కు అప్పగించు విషయములో నిర్ణయించుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.జి2-166181-2 / 2009).

16/16- అధ్యక్షులు, బి.సి.ఐక్యవేధిక వారు గతంలో గౌ.ముఖ్యమంత్రి గారికి ది.18.12.08న జరిగిన బి.సి.ఐక్య వేధిక సమావేశములో ఐక్యవేధిక భవనం నిర్మించుకొనుటకు 1000 చ.గ.ల స్థలము కేటాయించవలసినదిగా కోరగా తహశీల్దార్, విజయవాడ అర్బన్ వారు రైవస్ కాలువ ఒడ్డున విశ్వేశ్వరయ్య పార్క్ హనుమాన్ పేటలో 1000 చ.గ.ల స్థలము కేటాయించవలసినదిగా ప్రతిపాదించి విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆమోదం కొరకు పంపియున్నారు.

ఇందుపై తెలియచేయునది తహశీల్దార్ విజయవాడ అర్బన్ నెం.8బి-88/09 ది.25.11.09 గల లేఖలో హనుమాన్ పేట విశ్వేశ్వరయ్య పార్క్‌లో రైవస్ కాలువ ఎడమ గట్టులో ఎన్.టి.ఎస్.నెం.979 పార్ట్, బ్లాక్ నెం.32లో 423.34 చ.గ.ల ఖాళీ స్థలము మరియు ఎన్.టి.ఎస్.నెం.1013/ఎ, బ్లాక్ నెం.34, రెవిన్యూ వార్డ్ నెం.8లో 576.66 చ.గ.ల ఖాళీ స్థలము మొత్తం 1000 చ.గ.ల స్థలము గుర్తించినట్లు తెలుపుచూ సదరు స్థలము కేటాయింపునకు కౌన్సిల్ తీర్మానం కొరకు కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది, కృష్ణా జిల్లా కలెక్టర్ గారు హనుమాన్ పేటలోని ఏలూరు కాలువ గట్టు స్థలము మూడవ వ్యక్తికి కేటాయింపుపై ప్రభుత్వం వారికి నివేధిక పంపుచూ జి.ఓ.ఎం.ఎస్.నెం.101 ప్రకారం ఇరిగేషన్ ఖాళీ స్థలములు రోడ్లు కలుపుటకు, పార్కుల అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించవలెనని మరియు గౌ.లోకాయుక్త వారు కంప్లైయింట్ నెం.531/2008/బి.1 ది.29.1.09లో ఇరిగేషన్ స్థలాల కేటాయింపునకు, లీజులకు సిఫార్సులు చేయవద్దని ఇరిగేషన్ శాఖ వారిని ఆదేశించియున్నారు.

కావున బి.సి.ఐక్యవేధిక వారు కోరిన విధంగా ఐక్యవేధిక భవనం నిర్మించుటకు రైవస్ కాలువ గట్టున ఎన్.టి.ఎస్.నెం.979 పార్ట్, బ్లాక్ నెం.32లో 423.34 చ.గ.ల స్థలము, ఎన్.టి.ఎస్.నెం.1013/ఎ, బ్లాక్ నెం.34, రెవిన్యూ వార్డ్ నెం.8లలో 576.66 చ.గ.ల స్థలము అనగా మొత్తము 1000 చ.గ.ల స్థలము కేటాయించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-117533/10)

17/17- అధ్యక్షులు, శ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ వడ్డెర సంక్షేమ సంఘం, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ వారు రచ్చబండ కార్యక్రమంలో తమ స్వంత ఖర్చుపై కమ్యునిటీ హాలు నిర్మాణం నిమిత్తం సదరు ఏరియాలో వున్న 1000 చ.గ.ల స్థలము కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, వారు కోరిన స్థలము వడ్డెర కాలనీలో ఎల్.పి.నెం.47/74 ప్రకారం రిజర్వుడ్ ఖాళీ స్థము (ఓపెన్ స్పేస్) అయివున్నది. సదరు ఖాళీ స్థలములో 782 చ.మీ. స్థలములో O.D.A. కమ్యునిటీ హాలు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే నిర్మించినది వున్నది. 440 చ.మీ.ల స్థలములో BSNL టవర్ వున్నది. 752 చ.మీల స్థలములో గంగానమ్మ గుడి వున్నది. మిగిలినది 540 చ.మీల స్థలము ఖాళీగా వున్నది.

ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్.నెం.72 ఎం.ఎ. ది.20.2.02లో గౌ॥హైకోర్టువారు W.P.NO.26276/96లో గౌ. సుప్రీం కోర్టు వారి తీర్పులు S.C.1902 మరియు S.C.577ల ప్రకారం పబ్లిక్ ప్రయోజనాల నిమిత్తం పార్కులు, ఆట స్థలాలుగా గుర్తించబడిన రిజర్వుడ్ స్థలాలు ఇతర ప్రయోజనాలకు మార్పుచేసి ఉపయోగించవలదని ఆదేశించియున్నారు. మరియు గౌ॥హైకోర్టు వారు డబ్ల్యు.పి.నెం.15188/06 ది.25.7.06 గల ఇంటీరియం ఉత్తర్వుల పొడిగింపులో పబ్లిక్ పార్కులు లేక పబ్లిక్ రిక్రియేషన్ కొరకు గుర్తించబడిన స్థలాలు వేరే వ్యక్తులకు లేదా సంస్థలకు కేటాయించవలదని, వాటిని కేవలం నిర్దేశించిన పబ్లిక్ ఉపయోగాల కొరకే ఉపయోగించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున వడ్డెర కాలనీలోని ఎల్.పి.నెం.47/74లో రిజర్వుడ్ ఖాళీ స్థలములోని స్థలము వడ్డెర సంక్షేమ సంఘం వారికి కేటాయించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-117531/10)

18/18- విజయవాడ నగరము నందు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు పొందవలసిన పట్టిక నందు కొన్ని క్రొత్త ట్రేడ్సును చేర్చవలసివున్నది. ప్రస్తుతం వున్న డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు పట్టిక నందు గల కొన్ని ట్రేడుల యొక్క ఫీజులను పెంచవలసివున్నది. కనుక కొత్త ట్రేడులను చేర్చు డి అండ్ ఓ ట్రేడ్ పట్టిక ఈ క్రింది విధముగా తయారు చేయబడినది.

| వ. నెం. | వ్యాపార వివరము | ప్రతిపాదిత లైసెన్సు ఫీజు | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | టెలి సర్వీసెస్<br>ఉదా:- టాటా, రిలయన్స్, ఓడా ఫోన్, ఎయిర్‌టెల్, ఎయిర్‌సెల్ మొదలగునవి | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 2 | షాపింగ్ మాల్స్<br>(కార్పోరేట్ ఆర్గనైజేషన్‌లు)<br>ఉదా:- రిలయన్స్ రిటైల్, మోర్, బిగ్ బజార్, మోడరన్ మొదలగునవి | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 3 | రెసిడెన్సియల్ కాలేజీలు, స్కూల్సు (హాస్టల్ మరియు బోర్డింగ్ సదుపాయములు) | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 4 | జిమ్ సెంటర్స్ ఎ.సి.తో | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 5 | ఎ.సి. జ్యూయలర్స్ సేల్స్ మరియు మ్యాన్యుఫ్యాక్చరింగ్ | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 6 | రెడీమేడ్ దుస్తులు, క్లాత్ మరియు గోల్డ్ ఎ.సి.షోరూమ్ | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 7 | టెంపరరీ షాపింగ్ మాల్స్ (క్లాత్, ఫర్నిచర్, ఎలక్ట్రికల్ గూడ్స్) | Below 10 days - 5000/-<br>10 to 30 days - 10000/-<br>Above 30 days- 15000/- | |
| 8 | ఎ.టి.ఎం. సెంటర్స్ | Rs.500/- | |
| 9 | అన్ని రకముల ఆఫీసులు మరియు షోరూములు | Rs.1000/- | |
| 10 | ఆర్కిటెక్టు మరియు సర్వేయర్స్ | Rs.500/- | |
| 11 | నర్సరీస్ | Rs.500/- | |
| 12 | ఆస్ట్రొలజర్స్ | Rs.500/- | |
| 13 | ఎ.సి. బ్యూటీ పార్లర్స్ | Rs.1,000/- | |
| 14 | కంప్యూటర్ హార్డ్‌వేర్ సేల్స్ అండ్ సర్వీస్ | Rs.1,000/- | |
| 15 | కంప్యూటర్ హార్డ్‌వేర్ సర్వీస్ | Rs.200/- | |
| 16 | ఇంటర్‌నెట్ బ్రౌసింగ్ సెంటర్స్ సర్వీసెస్ | Rs.300/- | |
| 17 | బి.పి.ఓ. సాఫ్ట్‌వేర్ / ITES కంపెనీస్ | Rs.5,000/- | |
| 18 | కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్స్ | Upto 50 Students Rs. 500/-<br>50 - 100 Rs.1,500/-<br>100 Above Rs.5,000/- | |
| 19 | సెల్ ఫోన్ షోరూమ్, సేల్స్ | Rs.5,000/- | |
| 20 | సెల్ ఫోన్ సేల్స్ మరియు సర్వీసెస్ | Rs. 500/- | |
| 21 | కిరాణా షాపులు (ట్రేడ్ కోడ్ నెం.672) | ప్లింత్ ఏరియా ప్రాతిపదికన | |
| 22 | మార్బుల్ (ట్రేడ్ కోడ్ నెం.604) | ప్లింత్ ఏరియా ప్రాతిపదికన | |
| 23 | ఫంక్షన్ హాల్స్ కళ్యాణ మండపములు (ట్రేడ్ కోడ్ నెం.734) | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 24 | సినిమా హాల్స్ (ట్రేడ్ కోడ్ నెం.628) | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |
| 25 | ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ గూడ్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ (ట్రేడ్ కోడ్ నెం.813) | నెలసరి అద్దె ప్రాతిపదికపై | |

పైన తెల్పబడిన క్రొత్త డి అండ్ ఓ ట్రేడ్‌లను ప్రస్తుతము వున్న డి అండ్ ఓ ట్రేడుల పట్టిక నందు పొందుపరుస్తూ మరియు మిగతా ట్రేడుల యొక్క డి అండ్ ఓ ట్రేడు ఫీజులు రివిజన్ చేయుటకు ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F1-109528/2010).

19/19- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఓపెన్ డెఫికేషన్‌ను నిరోధించుటకు విస్తృతముగా మోడరన్ టాయిలెట్స్‌ను బి.ఓ.టి. బేసిస్‌పై నిర్మించుటకు టెండర్లు పిలువడమైనది. ది.31-10-2009 గల కౌన్సిల్ తీర్మానము నెం.176 నందు 11 ప్రదేశాలలో బి.ఓ.టి. పద్ధతిన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణమునకు ప్రతిపాదనలు ఆమోదించబడినవి. అయితే ఈ దిగువ 4 ప్రదేశాలలో స్థల భావము, రోడ్డు వెడల్పు తదితర అంశముల వలన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణమునకు అవకాశము లేనందున వాటికి

బదులు వేరే ప్రదేశాలలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుటకు ప్రతిపాదనలు వుంచడమైనది.

| గతంలో ఆమోదించబడిన ప్రదేశము | కేటాయించబడిన సంస్థ పేరు | ప్రస్తుతము ప్రతిపాదించబడిన ప్రదేశము |
|---|---|---|
| గణపతిరావు రోడ్‌లోని కృష్ణవేణి మార్కెట్టు వద్ద | శ్రీ సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | కాశ్మీర్ బార్ వద్ద, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు |
| రాణిగారితోట, ఉడా పార్కు వద్ద | స్నేహ స్కావెంజర్ వర్కర్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ | అల్లూరి సీతారామరాజు వంతెన, ఏలూరు కాలువ ప్రక్కన |
| మట్టా లాజరస్ మునిసిపల్ స్కూలు ప్రక్కన | టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైయివేట్ లిమిటెడ్ | శ్రీనివాస మహల్, కె.బి.ఎన్. కళాశాల ప్రాంతములో |
| అంబేద్కర్ రోడ్డు, రాజు గారి లే-అవుట్ | టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైయివేట్ లిమిటెడ్ | గొల్లపూడి బైపాస్ రోడ్డు |

పై ప్రతిపాదించబడిన స్థలములలో మోడరన్ టాయిలెట్స్ బిల్ట్ ఆపరేటివ్ సిస్టమ్ పై టెండరు షరతులకు లోబడి నిర్మించుకొనుటకు స్థలములు కేటాయించుటకు కౌన్సిల్ వారి ఆమోదమును కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-132261/2009)

20/20- విజయవాడ, మాచవరం యారం వారి వీధిలో రెవిన్యూ వార్డు నెం.16, బ్లాక్ నెం.24, ఎన్.టి.ఎస్. నెం.1లో 1026 చ.గ.ల రెవిన్యూ శాఖ వారి ఖాళీ స్థలము గలదు. సదరు స్థలము అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు అనువుగా వుండును. సదరు స్థలము అంబేద్కర్ భవన నిర్మాణం నిమిత్తం విజయవాడ నగరపాలక సంస్థ వారికి భూ బదలాయింపు (Alienation) చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ గారికి వ్రాయవలసివున్నది.

కావున అంబేద్కర్ భవన నిర్మాణం నిమిత్తం మాచవరం యారం వారి వీధిలో రెవిన్యూ వార్డు నెం.16, బ్లాక్ నెం.24, ఎన్.టి.ఎస్. నెం.1లో 1026 చ.గ.ల రెవిన్యూ శాఖ వారి ఖాళీ స్థలము విజయవాడ నగరపాలక సంస్థకు భూ బదలాయింపు (Alienation) చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ గారిని కోరుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-117540/10).

21/21- అధ్యక్షులు, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పుల తయారీ సంక్షేమ సంఘము వారు ది.15-3-10 గల దరఖాస్తులో 55 కుటుంబాల జీవనోపాధి కొరకు చెప్పుల షాపులు ఏర్పాటు చేసుకొనుటకు నగరపాలక సంస్థ వారిని కోరగా కూర్మయ్య బ్రిడ్జి వద్ద స్థలం కేటాయించి, తమకు చెప్పుల షాపులు ఏర్పాటుకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై గాంధీ నగరంలోని రోటరీ క్లబ్ ప్రక్కన జి.ఎస్.రాజు రోడ్డులో వున్న ఖాళీ స్థలము చెప్పుల తయారీ షాపుల ఏర్పాటుకు అనువుగా వుండునని సదరు స్థలము మొత్తం 355.55 చ.గ.లు (80' x 40') వున్నది. సదరు స్థలము రోటరీ క్లబ్ ప్రక్కన ఎన్.టి.ఎస్. నెం.629 జి.ఎస్.రాజు రోడ్డు, గాంధీనగరంలో వున్నది. సదరు స్థలము ఇరిగేషన్ శాఖకు చెంది ఏలూరు కాలువ గట్టు అయివున్నది. ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.101 ప్రకారము విజయవాడ నగర పరిధిలోని ఇరిగేషన్ శాఖ ఖాళీ స్థలాలు రోడ్డు కలుపుటకు లేక పార్కులుగా మాత్రమే ఉపయోగించవలసినదిగా ఉత్తర్వులు జారీ

చేసివున్నారు మరియు ఇరిగేషన్ స్థలములను ఆ శాఖ NOC తీసుకుని రెవెన్యూ డిపార్టుమెంట్ వారు మాత్రమే కేటాయించవలసియున్నది.

అంబేద్కర్ చెప్పుల తయారీ సంక్షేమ సంఘము వారు కోరిన విధంగా 55 చెప్పుల షాపులు ఏర్పాటు చేసుకొనుటకు ఎన్.టి.ఎస్. నెం.629లోని 355.55 చ.గ.ల (80' x 40') స్థలము గాంధీనగరంలోని రోటరీ క్లబ్ ప్రక్కన జి.ఎస్.రాజు రోడ్డులోని ఇరిగేషన్ స్థలము కేటాయింపుపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-152845/08).

22/22- నగరపాలక సంస్థలో ప్రస్తుతము 2 శానిటరీ సూపర్‌వైజరు పోస్టులు మాత్రమే మంజూరు కాబడినవి. నగరాన్ని 3 సర్కిల్స్‌గా విభజించుట, నగర విస్తీర్ణము పెరిగినందువలన మరియు సాలిడ్‌వేస్టు మేనేజ్‌మెంటు రూల్స్ అమలు చేయుట వలన వర్మీ కంపోస్టు ప్లాంటుల నిర్వహణ, ఛీఫ్ మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్ వారికి సాంకేతిక అంశములలో సలహా యిచ్చుటకు, 103 కమ్లైంట్‌ల పర్యవేక్షించుట తదితర అంశముల దృష్ట్యాను మరియు పెరిగిన పని భారము దృష్ట్యా పర్యవేక్షణకు అదనముగా 3 శానిటరీ సూపర్‌వైజరు పోస్టుల అవసరమున్నది.

సదరు పోస్టులకు కావలసిన అర్హతలు:

1. విద్యార్హతలు .. ప్రభుత్వము గుర్తింపు పొందిన యూనివర్సిటీ / డీమ్డ్ యూనివర్శిటీ నుంచి పొందిన బైలాజికల్ సైన్సు నందు పొందిన డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలు కలిగి వుండాలి.
2. ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ వారిచే గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారిచే గుర్తింపు పొందిన ఇనిస్టిట్యూట్ ద్వారా జారీ చేయబడిన శానిటరీ ఇన్‌స్పెక్టరు ట్రైనింగ్ కోర్సు సర్టిఫికెట్టు.
3. శానిటరీ ఇన్‌స్పెక్టరుగా కనీస సర్వీసు 3 సంవత్సరాలు కలిగి వుండాలి.
4. ఫిజికల్ ఫిట్‌నెస్ ఫర్ క్యాంపు లైఫ్.
5. స్కేల్ ఆఫ్ పే 6505-170-7015-185-7570-200-8170-215-8815-235-9520-255-10285-280-11125-315-12700-330-13030-360-13730-425-15025.

పై అర్హతలతో 3 శానిటరీ సూపర్‌వైజర్ పోస్టుల మంజూరు చేయుటకువ మరియు పోస్టుల మంజూరునకుగాను రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదమును కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్2-103126/2010)

23/23- విజయవాడ నగరపాలక సంస్థ యందు 16వ శానిటరీ డివిజను నందు శానిటరీ ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచున్న శ్రీ యం.రమేష్ బాబు పాయకాపురం ప్రధాన రోడ్డుపై మాంస విక్రయాలు అనుమతించి, ఆఫీసు వారి నియమ నిబంధనలు అతిక్రమించినందున, ది.24-02-2009న విధుల నుండి సస్పెండు చేయడమైనది. విధుల యందు నిర్లక్ష్యముగా వ్యవహరించినందున ఆంధ్రప్రదేశ్ సి.సి.ఏ.రూల్సు 1991 ప్రకారము సదరు శానిటరీ ఇన్‌స్పెక్టరుకు చార్జి మెమోను ది.13-04-2009న ఇవ్వడమైనది.

శ్రీ యం.రమేష్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టరు గారు ది.06-05-2009వ తేదీన గల సంజాయిషీలో కమీషనరు గారు గత 3 సంవత్సరముల నుండి మెయిన్ రోడ్డు మార్జినులో చేపల మార్కెట్టు నడుపుకొనుటకు మౌఖికముగా ఆదేశములు ఇచ్చినారనియూ, మార్కెట్టు నడుపుచున్న వ్యాపారస్తులు తెలిపినందున, మార్కెట్టు ఖాళీ చేయించుటకు

ఆలస్యమయినదనియూ, ప్రస్తుత కమీషనరు గారి ఆదేశానుసారము మార్కెట్టు ఖాళీ చేయించుట జరిగినదనియూ, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతము కాకుండా చూచుకొనగలనని తెలియచేసినారు.

సదరు సంజాయిషీపై ఎంక్వయిరీ ఆఫీసరుగా ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారిని నియమించి విచారించగా, సదరు అభియోగములు నిజమని నిర్ధారింపబడినవి.

ఎంక్వయిరీ ఆఫీసరు రిపోర్టు ననుసరించి,శ్రీ యం.రమేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టరు గారికి రెండు సంవత్సరముల వార్షిక ఇంక్రిమెంట్లను తాత్కాలిక పద్ధతిపై నిలుపుదల చేయుచూ ది.19-10-2009న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

శ్రీ యం.రమేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టరు గారు తన అర్జీ నందు తనకు విధించిన శిక్ష వలన రెండు సంవత్సరములపాటు ఆర్ధికముగా తాత్కాలిక ఇంక్రిమెంట్లు లాభములు కోల్పోవుదునని తెలుపుతూ, సదరు శిక్షను రద్దుపర్చవలసినదిగా కౌన్సిల్ వారిని కోరినారు.

కావున, శ్రీ యం.రమేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టరు గార్పై విధించిన రెండు ఇంక్రిమెంట్లు తాత్కాలిక పద్ధతిపై నిలుపుదల చేయుచూ ఇచ్చిన ఉత్తర్వులపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F13-103659/2009).

24/24- ప్రభుత్వము వారు జి.వో.యం.యస్.నెం: 212, ది.22-04-1994 నందు కనీసము 5 సంవత్సరముల నుండి పనిచేయుచున్న దినసరి వేతనము/ ఎన్.యం.ఆర్./ కన్సాలిడేటెడ్ పే వారు ది.25-11-1993 నాటికి కొనసాగుచున్న యెడల వారి యొక్క సర్వీసులను రెగ్యులరైజ్ చేయవచ్చునని (ఇతర నిబంధనలకు లోబడి)పేర్కొనియున్నారు.

ఆ ప్రకారము అర్హత కలిగిన, విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 29 మంది ఫుల్ టైమ్/ కంటింజెంటు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయవలసినదిగా ప్రభుత్వము వారికి సిఫార్సు చేయడమైనది.

అందుపై ప్రభుత్వము వారు జి.ఓ. ఆర్.టి. నెం.280, ది.10-03-2010 ప్రకారము, (మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారు) ఈ దిగువ పేర్కొనిన అర్హత కలిగిన 7 గురు ఫుల్ టైమ్ కంటింజెంటు వర్కర్లను పి.చ్.వర్కర్లుగా రెగ్యులరైజ్ చేయుచూ జి.ఓ. జారీ చేసియున్నారు.

| క్రమ సంఖ్య | సిబ్బంది పేరు సర్వశ్రీ | పుట్టిన తేది | కంటింజెంటు వర్కరుగా చేరిన తేది | ది.25-11-93 నాటికి గల సర్వీసు | కంటింజెంటు వర్కరుగా సర్వీసులో చేరినప్పటి వయస్సు | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|---|
| 1 | డి.వరలక్ష్మి | 01-07-61 | 01-06-85 | 8 Y, 8 M | 24 Yrs. | 5వ తరగతి |
| 2 | కె.సుభద్ర | 09-10-67 | 01-11-85 | 8 Y | 18 Yrs. | 5వ తరగతి |
| 3 | సి.చ్.జాస్మిన్ | 12-08-67 | 12-06-87 | 6 Y, 5 M | 20 Yrs. | 5వ తరగతి |
| 4 | డి.కోటేశ్వరమ్మ | 10-08-67 | 01-07-87 | 6 Y, 4 M | 20 Yrs. | 5వ తరగతి |
| 5 | యు.రాజేశ్వరి | 24-11-65 | 06-01-88 | 5 Y, 10 M | 23 Yrs | బి.ఏ. |
| 6 | హైమావతి | 10-11-67 | 16-04-88 | 5 Y, 7 M | 21 Yrs. | 2వ తరగతి |
| 7 | కె.లక్ష్మి | 10-08-60 | 09-09-88 | 5 Y, 2 M | 28 Yrs | 3వ తరగతి |

సదరు జి.ఓ. ను కౌన్సిలు వారి ముందు రికార్డు నిమిత్తము ఉంచుటకు మరియు వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయుటకు కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి.6-10143/ 2004)

25/25- 1960వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంధాలయ చట్టము సెక్షన్-20 ననుసరించి జిల్లాలోని స్థానిక సంస్థలు అనగా పురపాలక సంస్థలు, గ్రామ పంచాయితీలు, నగరపాలక సంస్థలు వసూలు చేయు ఆస్థి పన్నులో రూపాయికి 0.08 పైసలు చొప్పున గ్రంధాలయ సెస్సును జిల్లా గ్రంధాలయ సంస్థకు జమ చేయవలసియున్నది.

గవర్నమెంట్ వారు వారి ఉత్తర్వులు నెం.68 ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు తేది: 12-9-2007 (కాపీ జతపర్చబడినది) నందు 2006-2007 సంవత్సరము వరకు వసూలు చేయబడిన గ్రంధాలయ సెస్సును ఆయా స్థానిక సంస్థలకు చెల్లించవలసిన గ్రాంటుల నుండి గవర్నమెంట్ వారిచే మినహాయింపు చేయబడి గ్రంధాలయ సంస్థకు చెల్లించు విధముగాను మరియు ది: 1-4-2007 నుండి వసూలు చేయబడు గ్రంధాలయ సెస్సును ప్రతి నెలా చెల్లింపు చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

తదుపరి గవర్నమెంట్ వారు వారి ఉత్తర్వులు నెం.122 ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ తేది: 26-10-09 నందు గ్రంధాలయ సెస్సు చెల్లింపుపై ఈ దిగువ నిర్ణయపు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

1) ఇ-సేవా సెంటర్సు నందు వసూలు చేయు ఇంటి పన్నుల నుండి లైబ్రరీ సెస్సుకు సంబంధించిన మొత్తమును ఇ-సేవా వారు మినహాయించి గ్రంధాలయ సంస్థకు నేరుగా చెల్లించవలెను. అట్లు అవకాశము లేని యెడల ప్రాపర్టీ టాక్సుపై 8% చెల్లించవలెను.
2) అట్లు వసూలు చేయబడిన గ్రంధాలయ సెస్సును ఇ-సేవా సెంటర్ల వారు చెక్కు ద్వారా గ్రంధాలయ సంస్థకు చెల్లించవలెను.
3) గ్రంధాలయ సెస్సును వసూలు చేయుటకు ఎటువంటి ఫీజులు గాని సర్వీసు టాక్సు గానీ వసూలు చేయరాదు.

అందుపై పై తెల్పబడిన గవర్నమెంటు ఉత్తర్వులు నెం.122, తేది: 26-10-09ను సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.నెం.A13-10338 / 84).

26/26- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు శ్రీ సిఎస్.రావు, ఐ.ఎ.యస్., (రిటైర్డు) గారిని పే రివిజను కమీషనరుగా నియమించినారు. సదరు కమీషనరు వారు చేసిన ప్రతిపాదనలు, సవరణలపై ప్రభుత్వం వారు జి.ఓ.యం.యస్. నెం.52, తేది: 25-02-2010న ప్రభుత్వం వారి ఉత్తర్వులను జారీ చేయడమైనది. (సదరుజి.ఓ. కాపీ నకళ్లను జతపర్చడమైనది).

1) ఫిట్‌మెంట్ బెనిఫిట్‌గా 39%
2) రివైజ్డు పే స్కేల్సును ది.1-7-2008 నుండి నోషనల్‌గా అమలు చేయుచూ మానిటరీ బెనిఫిట్ ది.1-2-2010 నుండి చెల్లించుటకు
3) ఫిబ్రవరి 2010 ఎరియర్సును ఉద్యోగుల జి.పి.యఫ్. ఖాతాకు జమ చేయుటకు
4) మార్చి 2010 నుండి నగదు రూపములో సవరించిన జీత భత్యములు చెల్లించుటకు అంగీకరించడమైనది.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుటకు మరియు అమలుపరచుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి1-111204/2010).

27/27- పే-రివిజన్ కమీషన్ సిఫార్సులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన డియర్‌నెస్ అలవెన్సు, హౌస్ రెంట్ అలవెన్సు మరియు సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సులకు సంబంధించిన ఈ క్రింది ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ వారికి ఆమోదము

కొరకు వుంచడమైనది.

1) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంట్ వారిచే జి.ఓ.యం.యస్. నెం.63, తేది: 09-03-2010 నందు ది.01-01-2009 నుండి 5.136% కరువుభత్యము మరియు ది.01-07-2009 నుండి 9.416% కరువు భత్యము మంజూరు చేసినారు. ది.01-01-2009 నుండి ది.31-01-2010 వరకు నోషనల్‌గానూ, ది.01-03-2010 నుండి నగదు రూపేణా చెల్లించవలెనని జారీ చేసినారు.

2) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంట్ వారిచే జి.ఓ.యం.యస్. నెం.64, తేది: 09-03-2010 హౌస్ రెంట్ అలవెన్సును విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు 20% బేసిక్ పే మీద మంజూరు చేయుచూ రూ.4,000/-ల నుండి రూ.8,000/-ల వరకు సీలింగ్ పెంచినారు. సదరు ఉత్తర్వులు ది.01-02-2010 నుండి అమలులోనికి వచ్చుననియూ ఫిబ్రవరి 2010 నెల బకాయిలు ఉద్యోగి పి.యఫ్. అక్కౌంటు నందు జమ చేయవలెననియూ ది.01-03-2010 నుండి నదగు రూపేణా చెల్లించవలెనని జారీ చేసినారు.

3) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంట్ వారిచే జి.ఓ.యం.యస్. నెం.65, తేది: 09-03-2010 సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సును ది01-02-2010 నుండి రివైజ్ చేసినారు. ఫిబ్రవరి 2010 నెల బకాయిలు ఉద్యోగి పి.యఫ్ అకౌంటు నందు జమ చేయవలెననియూ, ది.01-03-2010 నుండి నగదు రూపేణా చెల్లించవలెనని జారీ చేసినారు.

పై ప్రభుత్వ ఉత్తర్వులు ఆమలుపరచుటకుగానూ మరియు ఆమోదము కొరకు ఆఫీసు వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C1-111204/2010).

28/28- శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ డివిజన్ కార్పోరేటర్ గారు వారి అర్జీ నందు తాను వ్యక్తిగత పనిమీద అమెరికా దేశము వెళ్ళుటకుగాను ది.18-3-2010 నుండి 30-04-2010 వరకు అనగా 44 రోజులు అమెరికా దేశములో వుండుటకు నిర్ణయించుకొని, సదరు కాలమును సెలవుగా పరిగణించవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్ 23(డి) ప్రకారము ఎవరైనా సభ్యులు 6 నెలల కాల పరిమితికి మించకుండా కార్పోరేషన్ వారిచే సెలవుకు అనుమతి పొందిన సందర్భములో మినహా, సభ్యులు వరుసగా మూడు కార్పోరేషన్ సమావేశములకు హాజరుకాని సందర్భములో (లేక) 6 నెలలకుపైగా కార్పోరేషన్ సమావేశములకు హాజరుకాని సందర్భములో సభ్యత్వాన్ని కోల్పోతారు.

అందుపై శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ డివిజన కార్పోరేటర్ వారి యొక్క 44 రోజుల కాలమును (అనగా ది.18-3-2010 నుండి 30-04-2010 వరకు) సెలవుగా మంజూరు చేయు విషయములో కార్పోరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.యం.2-113696/10) .

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

29/29- రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నగరములో నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

30/30- డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (YSR) అభయహస్తం పథకములో ఒక భాగమైన "ఇన్సూరెన్స్", డ్వాక్రా గ్రూపు మహిళలకే ( మరణం సంభవిస్తే ) పరిమితం కాకుండా, ఆ డ్వాక్రా గ్రూపు మహిళా భర్తకు కూడా (ఇంతకు ముందు ఉన్న జనశ్రీ భీమా యోజన పథకంలో డ్వాక్రా మహిళా భర్తకి మాత్రమే ఇన్సూరెన్స్ వర్తించేది) ఈ స్కీములో ఇన్సూరెన్స్ కవరేజీ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

31/31- 44వ డివిజన్‌లోని గులాబితోట రామస్వామి పార్కు నందు నూతనంగా వాటర్ రిజర్వాయరు నిర్మించవలసిందిగా కోరుచుచున్నాను.

32/32- గులాబితోటలో కొత్తగా నిర్మిస్తున్న బి.ఆర్.టి.యస్., వంతెన ప్రక్కన కర్మల షెడ్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

33/33- సత్యనారాయణపురం జి.వి.యస్.శాస్త్రి పార్కు నందు "స్కేటింగ్ రింగ్" ప్రక్కన గ్యాలరీ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

34/34- పున్నయ్యతోటలో జన నివాసల మధ్య నిర్మిస్తున్న "బార్"కు అనుమతి నిరాకరించవలసిందిగా కోరుచున్నాను (పాత భాను నగర్ రైల్వే గేటు దగ్గర)

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

35/35- విజయవాడ నగరమునందు మొత్తం 59 డివిజనులలో ఇల్లులేని ప్రతి అద్దెదారులకు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్., ద్వారా నిర్మించుచున్న ఇళ్ళను మన కార్పోరేషన్ అధికారులు ఫోటోలు దింపి రశీదు ఇవ్వడం జరిగినది. కానీ మూడు సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వడం జరగలేదు. ప్రభుత్వ అధికారులు చెప్పిన విధంగా నగరములో అర్హులైన వారందరికి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్., ద్వారా నిర్మించుచున్న వాటిని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/36- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట నుండి సింగ్ నగర్ వైపు వెళ్ళు దారిలో వున్న కల్వర్టు బదులుగా బుడమేరుపై వంతెన నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/37- విజయవాడ నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలని గత కమీషనరు గుల్జార్ గారు గత మేయర్లు శ్రీమతి తాడి శకుంతల గారు, ఆ తరువాత మేయరుగా ఎన్నికైన శ్రీమతి మల్లిక బేగం గారు విజయవాడ నగర జనాభా 10 లక్షలు లేనందున రూరల్‌లో ఉన్నటువంటి కొన్ని పంచాయితీలను కలుపుకొని 10 లక్షల జనాభా కలిగిన నగరంగా అధికారులు నివేదికలను తయారు చేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం మన విజయవాడ నగరానికి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్., నిధులు ఇవ్వడం జరుచుచున్నది. దీన్నికై గత కౌన్సిల్‌లో విజయవాడ నగరమును గ్రేటర్ విజయవాడగా చేయుటకు ప్రభుత్వ ఆదేశాల

మేరకు అధికారులు కౌన్సిల్ ముందుంచడం జరిగినది. ఈ ప్రతిపాదనను మెజార్టీ సభ్యుల ద్వారా ఆమోదించడం జరిగినది. కానీ రాష్ట్రంలో రాజకీయ కేంద్రంగా రాష్ట్రానికి నడి బొడ్డున వున్నటువంటి విజయవాడ నగరమును గ్రేటర్ సిటీగా చేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/38- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట మరియు 56వ డివిజన్ వాంబేకాలనీ, జక్కంపూడి వద్ద జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్., ద్వారా నిర్మించి యిచ్చిన లబ్దిదారులకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/39- విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వున్న హెచ్.ఐ.వి., బాధితుల అందరికీ రాష్ట్ర ప్రభుత్వం పించన్లు ప్రకటించినందున, వెంటనే భాధితులందరికి పించన్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/40- 49వ డివిజన్ ప్రజలు బస్ సౌకర్యంలేక ఆ ప్రాంత ప్రజానీకం చాలా ఇబ్బందికి గురి అవుచున్నారు. కనుక వెంటనే బస్ సౌకర్యం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

41/41- రానున్న వేసవిని దృష్టిలో వుంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

42/42- వేసవిని గమనంలో వుంచుకొని డీఫంక్ట్ అయిన బోర్ల స్థానే కొత్త బోర్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

43/43- నగరపాలక సంస్థ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం భవనాల రిపేర్లు, లైటింగ్, మంచినీరు, డ్రైనేజి, మరగు దొడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకొనాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

44/44- నగరములో పాడైన బి.టి. రోడ్లను పునరుద్ధరించేందుకు మరియు ప్యాచ్ వర్క్ చేపట్టేందుకు చర్యలు తీసుకొనాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

45/45- నగరములోని ఓపెన్ డ్రైయిన్లు, అవుట్ ఫాల్ డ్రైయిన్లలో 'పూడిక' తీయించేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. 'సిల్ట్ రిమూవల్' కార్యక్రమం వేగవంతం చేయాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

46/46- టీచర్స్ కాలనీలో గల ఫన్ టైమ్స్‌లో ఎగ్జిక్యూటివ్ కమిటీలోకి గౌరవనీయులైన మేయరు గారిని, స్థానిక యం.యల్.ఏ., గారిని, స్థానిక కార్పోరేటరును, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా ఉండేటట్లుగా తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

47/47- కలెక్టరు గారు ఛైర్మన్‌గా ఉన్న ట్రాఫిక్ కమిటీలోకి నగర మేయరు గారిని, డిప్యూటీ మేయరు గారిని మరియు ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌ని మెంబర్స్‌గా వేసేటట్లు తీర్మానం చేసి కలెక్టరు గారికి పంపించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

48/48- 14వ డివిజన్‌లోని వి.యం.సి., వాటర్ ట్యాంకుకు తూర్పు వైపున ఉన్న ఖాళీ స్థలం నందు డివిజన్ ప్రజల అవసరాలకు అనుగుణంగా అంటే వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు షెల్టరుగాను మరియు దిగువ మధ్య తరగతి ప్రజలకు వివాహ శుభకార్యములు చేసుకొనుటకు ఏ విధమైన కట్టడం లేనందువలన, సదరు ఖాళీ స్థలం నందు బిల్డింగు నిర్మించగలరని కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

49/49-విజయవాడ నగరములో ట్రాఫిక్ స్పోర్ట్సు కమిటీలో మరియు కౌన్సిల్‌లో చేసిన వీధి పేర్ల తీర్మానముల మొత్తమును, ఇంటి నెంబర్ల వివరములతో నగర ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

50/50- కార్పోరేషన్‌లో వివిధ శాఖలలో ఉన్న ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానం చేయవలసినదిగా కోరుచుచున్నాను.

శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

51/51- అజిత్‌సింగ్ నగర్ ప్రాంతం - 52వ డివిజన్ నుండి 59వ డివిజన్ వరకు గల మధ్య తరగతి కుటుంబాల వారు, కార్మిక కుటుంబాల వారు కలరు. వారి వారి ఆడపిల్లలు చదువుకొనుటకు ప్రత్యేకంగా బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన యెడల, పై కుటుంబాల వారి ఆడపిల్లలు, వేరే ప్రాంతమునకు వెళ్ళకుండా ఈ ప్రాంతంలోనే విద్య నభ్యసించగలరు. సదరు విషయమై తగు చర్యలు తీసుకొనగలందులకు కోరుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

52/52- ప్రస్తుతము వికలాంగుల పెన్షన్లకు అన్ని అర్హతలు ఉండి వృద్ధాప్య, వితంతు పొందుతున్న వారికి వెంటనే వికలాంగుల పెన్షన్లుగా మార్చుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

53/53- అజిత్‌సింగ్ నగర్ గంగానమ్మ గుడి దగ్గర గత 10 సంవత్సరముల నుండి తెలుగుదేశం పార్టీ దిమ్మె ఉన్నది. ప్రస్తుతము ఆ దిమ్మె మీద మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి Bust size విగ్రహం పెట్టుటకు అనుమతించగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

54/54- 39వ డివిజన్‌లో వున్న బ్రాహ్మణ వీధి నుండి సుబ్బరామయ్య వీధి గుండా గాంధీ హిల్ వరకు గల పెద్ద కాలువను రాబోవు వర్షా కాలములో ప్రజలు ఇబ్బందిపడకుండా ఇప్పుడు పూడికలు తీసినచో ముంపునకు గురికాకుండా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

55/55- ఆస్తి పన్ను చెల్లింపుదారులపై అగ్నిమాపక సెస్ (Fire tax) విధించాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హై లెవెల్ డిసిప్లినరీ కమిటీ నిర్ణయించినందున, ఇది ప్రజలపై భారం కానున్నందున, ఫైర్ టాక్స్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

56/56- ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ల్యాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్-అగ్రికల్చరల్ సర్వీసెస్) యాక్టు, 2006 ప్రకారం ఇళ్ళ యజమానులు, ప్లాట్ల యజమానులపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న కన్వర్షన్ ఫీజు, పెనాల్టీలు సాధారణ, మధ్య తరగతి తదితర ఫీజులు మోయలేని విధంగా ఉన్నందున వసూళ్ళు నిలిపివేయాలని, చట్టంలో తగు సవరణలు చేసి ఫీజును నామమాత్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

57/57- ఫుట్‌పేర్ కార్మికులకు నగరంలో ఫుట్‌పేర్ బజార్ ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

58/58- 58వ డివిజన్‌లో రిజర్వాయర్‌కు కెపాసిటీకి మించి కనెక్షన్లు ఉన్నాయి. దాని వలన అందరికీ నీరు అందటంలేదు. కావున డివిజన్‌లో మరో రిజర్వాయర్ నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

59/59- 58వ డివిజన్ రాధానగర్ ప్రాంతములో లాయర్ రమేష్ గారి ఇంటి దగ్గర ఖాళీ స్థలములో ప్రహరీ గోడ, కమ్యూనిటీ హాలు నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

60/60- నగరపాలక సంస్థ పరిధిలోని అవకాశమున్న ప్రతి డివిజన్‌లో మహిళలకు ఉపాధి నిమిత్తం స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగాను, ట్రైనింగ్ పొందిన మహిళలకు ఆయా వృత్తి నైపుణ్యాన్నిబట్టి, స్వయం ఉపాధికి, అవసరమైన ఋణ, వస్తు సౌకర్యం కల్పించగలందులకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

61/61- నగరపాలక సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాన్ని అమలుపరచాలని గెజిట్ నెం.6ను అమలుకై కార్మిక శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలుపరచాలని కోరుతూ ప్రతిపాదన.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

62/62- JNNURM నిధులలో వున్న BSUP పథకం క్రింద కొండ ప్రాంతాల్లో ఇంకా ఎన్నో పనులు పూర్తి చేయాల్సి వుంది. మొఘల్‌రాజపురంలో కొండ ప్రాంత రోడ్లను పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/63- నగరములో అనేక సమస్యలకు పరిష్కారము కనుగొని విజయాలు సాధించింది. 2005-2010 కౌన్సిల్. అయితే కొండ ప్రాంతముల వారి ఇళ్ళ రిజిస్ట్రేషన్ విషయములో రాష్ట్ర ప్రభుత్వముతో చర్చించి త్వరితగతిన ఈ విషయాన్ని పరిష్కరించాలని ప్రతిపాదించుచున్నాను.

64/64- 7వ డివిజన్‌లో కొండ ప్రాంతములలో త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికై మరియొక రిజర్వాయరు కావాలని ప్రతిపాదించుచున్నాను.

65/65- గతములో ఏర్పాటు చేసిన వీధుల పేర్లు నూతనంగా తీర్మానమైన పేర్లతో క్రొత్తగా డోర్ నెంబర్లతో సహా ప్రతి వీధి ప్రారంభములో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/66- 2005 నుండి 2010 వరకు జరిగిన రోడ్ల అభివృద్ధి ఎంతో వుంది. కానీ అన్ని ప్రాంతాలలో వ్యాపారము పేరుతో రోడ్లు నానాటికీ పాదచారులకు, చిన్న ప్రయాణ సాధనాలు నడిపే వారికి, వృద్ధులకీ ఎంతో సంకటముగా మారుతున్నాయి. ట్రాఫిక్ మరియు టౌన్ ప్లానింగ్ వారు ప్రస్తుతము తీసుకొంటున్న చర్యలు ఏమాత్రం చాలటం లేదు. వనది రాను రాను "బ్యాడ్ ప్లానింగ్ సిటీ" గా మారటాన్ని నియంత్రించాలని కోరుచున్నాను.

67/67- మన నగరాన్ని పది సంవత్సరములుగా మహిళా మేయర్లు బాధ్యత వహించిన సందర్భముగా నగరములోని ఒక కేంద్రములో మహిళాభివృద్ధికి మహిళలను చైతన్యపరిచే కార్యక్రమాలకి, మహిళలను రాజకీయంగా, సామాజికంగా చట్టాలపై అవగాహన కల్పించుటకై షార్ట్ స్టే హోమ్‌తో సహా మల్టీపర్పస్ భవనాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి. కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

68/68- పారిశుధ్య కార్మికులు 10 సం.రముల నుంచి డ్వాక్రా గ్రూప్ ద్వారా మరియు Permanent Workersగా పని చేయుచున్న కార్మికులకు JNNURM క్రింద గృహాలు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

69/69- కార్పోరేషను స్కూల్సులో విద్యార్ధులకు మంచినీటి సరఫరాకు ఆక్వాగాడ్ బిగించవలసినదిగా కోరుచున్నాను.

70/70- మహిళా ఉద్యోగులకు కార్పోరేషనులో మధ్యాహ్నం భోజనము చేసి విశ్రాంతి తీసుకొనుటకు ప్రత్యేకమైన హాలు నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

71/71- ఉడా వారు ఏర్పాటు చేసిన రోడ్డుకు డా.Y.S.రాజశేఖర్ రెడ్డి గారి పేరు ఖరారు చేసినందున నైనవరం ఫ్లై వోవర్ దిగువన ఉన్న రింగునందు Y.S.రాజశేఖర్ రెడ్డిగారి విగ్రహం ఏర్పాటుకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

72/72- 14వ డివిజన్‌లో ఉన్న 10 MGD వాటర్ ప్లాంటుకు కృష్ణా బేరేజి దగ్గర నుండి పైపుల ద్వారా నీటిని తీసుకువచ్చి ఆ నీటిని శుద్ధిచేసి పరిసరాల ప్రజలకు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

73/73- బిల్డింగ్ పీనలైజేషన్ (బి.పి.యస్)లో వసూలు చేసిన మొత్తాన్ని ప్రత్యేక ఖాతాలో ఉంచి నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

74/74- అజిత్‌సింగ్ నగర్ పైపుల రోడ్డు వరకు విస్తరించిన ఇన్నర్ రింగ్ రోడ్డులో సెంటర్ డివైడర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

75/75- నగరంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ఇంజనీరింగ్ పనులు నిర్వహణలో జాప్యం జరుగుతున్న నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

76/76- తెల్ల కార్డు ఉన్న పేదలందరికి ఎటువంటి ఫీజులు, డొనేషన్ లేకుండా ఉచితంగా భూగర్భ డ్రైనేజీ సౌకర్యం కల్పించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

77/77- భవన నిర్మాణానికి అనుమతి తీసుకొని నిర్మాణం జరుగుతున్న సంవత్సరములకు వేకెంట్ ల్యాండ్ టాక్స్ (వి.యల్.టి.) వసూలు చేయడం సమంజసం కానందున, భవన నిర్మాణాలు జరిగిన సంవత్సరాలకు వి.యల్.టి. వసూలు చేయరాదని ప్రతిపాదించడమైనది.

78/78- 2007, 2008 సంవత్సరాలకు సంబంధించి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి.ఎ.జి.) రూపొందించి శాసన సభలో ప్రవేశపెట్టిన నివేదికలలో విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన విషయాలపై తగు చర్యలు తీసుకోవలసిందిగా అధికార యంత్రాంగాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

79/79- ప్రభుత్వం పేదల కొరకు నిర్మించిన పక్కా గృహాలకు ఆస్థి పన్ను పేరు మార్పిడి ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

80/80- ఆస్థి పన్ను పేరు మార్పిడి కుటుంబ సభ్యులు మధ్య జరిగినపుడు ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా పేరు మార్పిడి చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

81/81- నగరంలో అద్దెలకు వుంటున్న పేదలకు కూడా జె.యన్.యన్.యు.ఆర్.యం. జి+3 గృహాలు కేటాయించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కోరాడ రామ్మోహనరావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

82/82- 24వ డివిజన్‌నందున్న జిమ్‌నకు అవసరమైన పూర్తి క్రీడా పరికరాలు లేకపోవడం వలన జిమ్‌నకు వచ్చే యువతీ యువకులు తీవ్ర నిరాశ, నిస్పృహకు గురి అవుచున్నారు. కావున వెంటనే జిమ్ బిల్డింగ్‌నందు క్రీడాకారులకి అవసరమైన జిమ్ క్రీడా పరికరాలు వెంటనే ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

83/83- 24వ డివిజన్ (స్లమ్) పేదల నివాస ప్రాంతంగా ఉన్నది. కృష్ణా కరకట్ట భ్రమరాంబపురం ప్రాంత ప్రజలు వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవించే ప్రజలు ఎక్కువగా ఉంటున్నారు. డివిజన్‌లో ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు వివిధ అవసరాల రీత్యా రాకపోకలకు స్వర్గపురి మైదానం ద్వారా సాగించేవారు. అక్కడ గోడకు ఉన్న చిన్న గేటు మూసివేయడం వలన స్థానిక ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. స్వర్గపురి ప్రహారీ గోడ వెనుక దోభిఖానా మద్య ఉన్న డ్రైయిన్‌పై రాకపోకలు సాగిస్తూ వృద్ధులు, స్కూలు విద్యార్థులు అనేకసార్లు ప్రమాదాలకి గురి అవుచున్నారు. కావున వెంటనే డ్రైయిన్‌పై సిమెంటు శ్లాబు బిళ్లలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

84/84- విజయవాడ నగరపాలక సంస్థచే నిర్మించబడిన భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ చిహ్నం భవనమునకు చుట్టూ ప్రహారీ గోడ ఎత్తు లేకపోవడం వలన ఆ బిల్డింగునకు రక్షణ లేకపోవడం రాత్రి వేళలందు అసాంఘిక చర్యలకు నిలయంగా మారుచున్నది. కావున వెంటనే భవనం చుట్టూ ప్రహారీ గోడ ఎత్తు పెంచవలసినదిగానూ మరియు బిల్డింగునందున్న మ్యూజియం సందర్శకులకు మరుగుదొడ్లు లేక తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. అందువలన బిల్డింగు ప్రక్క ఖాళీ స్థలంలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టవలసినదిగానూ కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-</u>

85/85- విజయవాడ నగరపాలక సంస్థ యితర ప్రభుత్వ శాఖలకు కోట్లాది రూపాయల బకాయిలు పడిందని సమాచారం మేరకు ఇటీవల కమర్షియల్ టాక్సు, లేబర్, ఆదాయపన్ను శాఖ, ఉడా తదితర శాఖలు కార్పోరేషన్‌కు నోటీసులు యిస్తున్నాయి. ఈ వ్యవహారం నగరపాలక సంస్థ పరువు ప్రతిష్టలకు సంబంధించినది. దీన్నిపై చర్చించి తగు నిర్ణయం తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

86/86- కాగ్ నివేదిక శాసన సభలో ప్రవేశపెట్టిన నివేదికలోని విజయవాడకు సంబంధించిన అంశాలపై చర్చించి తగు నిర్ణయములు గైకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

87/87- 2007-2008 కాగ్ నివేదిక నేపథ్యంలో కార్పోరేషన్‌లో ఉన్న రాష్ట్ర పోస్టు ఆడిటింగు విభాగానికి అన్ని వ్యయాలకు సంబంధించిన రికార్డులు సకాలములో పంపించాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

88/88- 152 కోట్లతో విజయవాడ నగరపాలక సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకముగా రూపొందించిన BRTS ప్రాజెక్టు 2009 నవంబరు 1 కల్లా పూర్తి చేస్తారని చెప్పారు. తిరిగి 2010 ఏప్రియల్ కల్లా ప్రారంభిస్తామని అధికార గణాలు చెపుతున్నాయి. కావున త్వరితగతిన BRTS ప్రాజెక్టు పూర్తిచేసి, ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

89/89- అర్హులైన తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఎటువంటి ఫీజు లేకుండా ఉచితముగా యుజి.డి. కనెక్షను పొందుటకు అవకాశం కల్పించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

90/90- కృష్ణలంక 23వ డివిజనులోని APSRMC హైస్కూలు మరియు వియం.రంగా నగరపాలక సంస్థ హైస్కూలు నందు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యాబోధన కొరకు వెంటనే అవసరమైన తరగతి గదులు నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

91/91- విజయవాడ నగరపాలక సంస్థ 22, 23, 24 డివిజన్ల యందు పేద, మధ్య తరగతి ప్రజలు వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవించే ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ ప్రాంతాలలో పేదలు నివాస ప్రాంతాలు (రణదివె నగర్, కృష్ణా కరకట్ట) కూడా ఉన్నవి. ఈ ప్రాంత ప్రజల వైద్య అవసరాలకి దగ్గరలో ప్రభుత్వ హెల్తు సెంటర్ లేక పోవడం వలన వైద్యంకై తీవ్ర ఆర్థిక యిబ్బందులకు గురి అవుచున్నారు. కావున కొడాలి పున్నయ్య చౌదరి నగరపాలక సంస్థ మెటర్నిటీ హాస్పటల్ ఆవరణ వద్ద హెల్తు సెంటర్ నిర్మాణ పనులు తక్షణం ప్రారంభించాలని, మరియు శాశ్వత ప్రాతిపదికన అవసరమైన డాక్టర్లను, సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

92/92- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి రావలసిన అద్దెలు, లీజులు, బకాయిలు మొత్తం వడ్డీతో సహా వసూలు చేసేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

93/93- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేయుచున్న డ్వాక్రా, సియం.ఇ.వై, కాంట్రాక్టు కార్మికుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ వారు నిర్దేశించి నిర్ణయించిన విధముగా దినసరి వేతనాలను సవరించి నగరపాలక సంస్థలో కార్మికులకు అమలు జరుపుటకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

94/94- విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల నివాసం కొరకు నగరపాలక సంస్థచే కేటాయించుటకు చేపట్టిన ఇళ్ల స్థలాలను వెంటనే వారికి రిజిస్ట్రేషను పూర్తిచేసి కేటాయించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

95/95- కృష్ణలంక 23వ డివిజనులో పరిధిలోనున్న శాతవాహన పార్కులో కర్మల షెడ్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

96/96- అర్హులైనవారందరికీ పింఛన్లు మంజూరుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

97/97- కృష్ణలంక ప్రాంతంనందున్న 22, 23, 24 డివిజన్ ప్రాంత ప్రజలకవసరమైన విధముగా ఎ.పి.యస్.ఆర్.యం.సి. హైస్కూలు గ్రౌండు నందు వాకింగ్ ట్రాక్ నిర్మాణం త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

98/98- నగరములోని అన్ని డివిజన్‌లలో రేషన్ కార్డులపై సర్వే ప్రక్రియ సత్వరమే పూర్తి చేసి అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు కొత్తగా తక్షణమే మంజూరు చేయాలని, చౌక దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ సక్రమ నిర్వహణకు అవసరమైన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

99/99- భవనాల నిర్మాణాలకు అగ్నిమాపక శాఖ నో అబ్జెక్షన్ మంజూరు చేసేందుకు, ఫిర్యాదుల పరిశీలనకు, అగ్నిమాపక శాఖ యూజర్ చార్జీలు వసూలు చేయడాన్ని మరియు ప్రస్తుతము ఉన్న చార్జీలను పెంపుదలచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

100/100- 19వ డివిజను కర్నాటి రామమోహనరావు నగరపాలక సంస్థ హైస్కూలు నందు 6వ తరగతి నుండి ఇంగ్లీషు మీడియం విద్యాబోధన చేయుచున్నందున తరగతి గదులు సరిపోవడం లేదు. కావున వెంటనే అదనపు తరగతి గదులు నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

101/101- డ్వాక్వా గ్రూపులలోని మహిళలు పొదుపు చేసిన డబ్బును గతములో మాదిరిగానే వారికి కావల్సివచ్చినపుడు తీసుకొనే విధముగా మరియు లోన్లు యిచ్చే సందర్భంలో కొంత ఎమౌంటును ఫిక్సడ్ చేయాలనే నిబంధనలు తొలగించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

102/102- అభయ హస్తం కట్టిన డ్వాక్వా గ్రూపులలోని మహిళలకు వెంటనే పెన్షను మంజూరు చేయాలని కోరుతూ మరియు గ్రూపులలోని అభయహస్తంలో చేరని మహిళలకు మరలా అభయ హస్తంలో చేరుటకు అవకాశం కల్పించాలని ప్రతిపాదించుచున్నాను.

103/103- వరద ప్రాంతాలలో నష్టపోయిన డ్వాక్వా గ్రూపులలోని మహిళలకు ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల లోన్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

104/104- డ్వాక్వా గ్రూపులలోని మహిళలకు ప్రభుత్వం ప్రకటించిన విధముగా 25 పైసల వడ్డీకే ఋణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

105/105- కార్పోరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాలను పునరుద్దరించాలనియూ యింకా ఏర్పాటు చేయని డివిజన్సులో కూడా మహిళల అభ్యర్ధన మేరకు క్రొత్తగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

106/106- ఇతర మున్సిపాలిటీలలో మాదిరిగా నగరములో మహిళల ఆర్ధిక స్వావలంభనకు కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

107/107- 59వ డివిజనులోని భవానీ బార్ వద్ద నుంచి సుబ్బయ్య కుంట వరకు నున్న రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదన.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

108/108- నగరములో వేసవికాలం నీటి ఎద్దడిని నివారించుటకు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

109/109- 37వ డివిజను నందు ఈ క్రింది ప్రాంతములో రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

1) నూకాలమ్మ గుడి వీధి నుండి, కొయ్యా పాపారావు యింటి వీధి వరకు వున్న అడ్డ రోడ్డుకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని

2) చిల్లా అప్పలదాసు యింటి వీధి నుండి నీలం నారాయణ రావు యింటి రోడ్డు వరకు

3) లంకా పాండు యింటి నుండి జెండా చెట్టు వీధి వరకు రిటైనింగ్ వాల్‌ను నిర్మించాలని కోరుతూ

4) షేక్ హుస్సేన్ యింటి నుండి నూకరాజు యింటి వీధి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం

5) లంకా కనకారావు యింటి నుండి కొక్కిలిగడ్డ కొండలరావు యింటి వరకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చెయ్యాలి.

6) చెక్క వెంకన్న యింటి నుండి పొనమాల సుబ్బారావు వీధి వరకు రిటైనింగ్

7) ఆలేటి వారి వీధి, పోలవరపు దుర్గమ్మ, యింటి నుండి బండి అప్పారావు యింటి వీధి వరకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

110/110- నగరములో విద్యార్థులకు, యువతీ యువకులకు క్రీడలపై ఆశక్తి కల్గించేందుకు వివిధ క్రీడాంశాలలో వేసవి శిక్షణా శిబిరాలను ఉచితముగా విస్తృతముగా నిర్వహించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

111/111- విజయవాడ వన్ టౌవున్ ప్రాంతమును మురుగునీరు, వర్షపునీరు ముంపు నుండి ఈ ప్రాంత ప్రజానీకంను రక్షించే విధముగా శాశ్వత నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైననది.

112/112- విజయవాడ 37వ డివిజను గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతములో జెండా చెట్టు ఏరియా నందు చేతి వృత్తులు వెనుకబడిన ప్రజలు పేదలు అత్యధిక మంది నివాసముంటున్నారు. ఈ ప్రాంతము నందు కమ్యూనిటీ హాలు నిర్మాణము ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది

113/113- విజయవాడ 37వ డివిజను గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతము తూర్పు భాగము నందు వున్న మురుగు కాలువ పాడైపోయినది. కావున సిసి. డ్రైన్‌గా డ్రైన్ నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. ఈ ప్రతిపాదన ది.29.12.2005 తీర్మానము నెం. 658 నందు అమోదించబడినది. అమలు కాలేదు.

<u>శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుల వారి ప్రతిపాదనలు</u>:-

114/114- విజయవాడ నగర పరిధిలో 5 రైతు బజార్లు నెలకొల్పబడినప్పటికీ వన్ టౌన్ ప్రాంతములో ఒక్క రైతు బజారు లేదు. పాత బస్తీలో చేతి వృత్తిదారులు, రిక్షా కార్మికులు, ముఠా కార్మికులు మొదలగు 4 లక్షల నివాసితులలో ఎక్కువ శాతము దారిద్ర్య రేఖకు దిగువనవున్నారు. చాలా కాలం నుండి యిచ్చటి ప్రజలు "రైతు బజారు" ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నారు. ఈ విషయంపై నేను మార్కెటింగ్ శాఖాధికారులను సంప్రదించగా, స్థలము కేటాయిస్తే రైతు బజారు ఏర్పాటు చేయగలమని హామీ యిచ్చినారు.

జాతీయ రహదారి నెం.9ని ఆనుకొనియున్న నగరపాలక సంస్థ లారీ స్టాండులో రైతు బజారు ఏర్పాటు ప్రజలకు అందుబాటులో యుండి, సౌకర్యవంతముగా వుంటుంది. కనుక లారీ స్టాండులో య.0.50 సెంట్లు కేటాయించవలసినదిగానూ, ఇందులో య.0.25 సెంట్లలో రైతు బజారు ఏర్పాటుకు మార్కెటింగ్ శాఖ వారికి కేటాయించవలసినదిగానూ, య.0.25 సెంట్లలో మాంసం, చేపల దుకాణములు కేటాయిస్తూ, నగరపాలక సంస్థచే దుకాణముల నిర్మాణము చేయుటకు తీర్మానించవలసినదిగా కోరుచున్నాను.

115/115- గొల్లపూడి నుండి కనకదుర్గమ్మ వారి గుడి వరకూ గల జాతీయ రహదారి నెం.9ను ఆనుకొనియున్న ప్రాంతము, హౌసింగ్ బోర్డు కాలనీ, విద్యాధరపురం, రామ రాజ్య నగర్ వగైరా ప్రాంతముల శాంతి భద్రతల సమస్యలను ప్రస్తుతము టూ-టౌన్ పోలీస్ స్టేషన్ వారు చూచుచున్నారు. ఈ ప్రాంతములలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువ. అంతే కాకుండా రోడ్డు ప్రమాదములు కూడా చాలా ఎక్కువ. దసరా, మహాశివరాత్రి మరియు పుష్కరముల సందర్భముగా ట్రాఫిక్ నియంత్రించుట చాలా కష్టముగా యున్నది. కనుక భవానీపురంలో ఈ ప్రాంతముల సమస్యలను పరిష్కరించుటకు వీలుగా ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయవలసినదిగా, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎప్పటి నుండో కోరుచున్నారు. నేను ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ముఖ్యమంత్రి గారిని, హోం శాఖ మంత్రి గారిని కోరగా వారు చాలా సానుకూలముగా స్పందించినారు. 700 చదరపు గజముల స్థలము యిచ్చినట్లయితే సత్వరమే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని వారు వాగ్దానము చేసియున్నారు.

కనుక జాతీయ రహదారి నెం.9ని ఆనుకొనియున్న నగరపాలక సంస్థ లారీ స్టాండులో 700 చదరపు గజముల స్థలము పోలీస్ స్టేషన్ ఏర్పాటు నిమిత్తము ప్రభుత్వము వారికి (హోం శాఖ) కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

## ది.16-04-2010 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

116/116- ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.31, ది.10.11.09 గల తీర్మానంలో శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి గారు, 51వ డివిజన్ కార్పోరేటర్ ప్రతిపాదించిన విధంగా ఈ క్రింద తెలిపిన వీధులకు పేర్లు నామకరణం చేయుటకు తీర్మానం ఆమోదించియున్నారు.

| | |
|---|---|
| 1) 20-1-1 నుండి 20-1-8 | పెనుమత్సవారి వీధి |
| 2) 20-2-1 నుండి 20-2-19 | వలివర్తి శివరామరాజు వీధి |
| 3) 20-3-15 నుండి 20-3-16/2 | గోడవర్తి వారి వీధి |
| 4) 20-3-4 నుండి 20-3-12 | వేగేశిన వారి వీధి |
| 5) 20-3-7/1 నుండి 20-3-18 | లక్కంరాజు వారి వీధి |
| 6) 20-3/2-9 నుండి 20-3/2-12/1 | రామాలయం వీధి |
| 7) 20-3/2-11 నుండి 20-3/2-31/1 | సలాది కొండ సాంబశివరావు వీధి |
| 8) 20-3/2-15 నుండి 20-3/2-30 | అద్దేపల్లివారి వీధి |
| 9) 20-3/2-31 నుండి 20-3/2-52 | చిట్టా శ్రీరామమూర్తి గారి వీధి |
| 10) 20-3/1-105 నుండి 20-3/1-104 | సంపత్ నాయుడు వీధి |
| 11) 20-3/1-91 నుండి 20-3/1-101 | జమ్మలమడుగు వారి వీధి |
| 12) 20-3/1-75 నుండి 20-3/1-89 | పలగాని ప్రభాకరరావు వీధి |
| 13) 20-3/1-49 నుండి 20-3/1-71 | ఉప్పలపాటి రామరాజు వీధి |

14) సూర్యపబ్లిక్ స్కూలు నుండి సూర్యాబాల అపార్ట్‌మెంట్ పడమటి వైపు చివరి వరకు గల మెయిన్ రోడ్డునకు శివాలయం వీధిగా నామకరణం చేయుటకు.

15) బుడమేరు కట్ట నుండి పడమర శాంతినగర్ చివర వరకు ప్రస్తుతం డొంక రోడ్డుగా పిలువబడు రోడ్డునకు కాకర్లపూడి సుబ్బరాజు వీధిగా నామకరణం చేయుటకు.

16) 20-3/1-31 నుండి 20-3/1-49 వరకు శివాలయం వీధి మరియు కాకర్లపూడి సుబ్బరాజు వీధికి మధ్య గల వీధికి గట్ట రత్తయ్య వీధిగా నామకరణం చేయుటకు.

17) 20-3/1-1/4 నుండి 20-3/1-31/2 వరకు గల వీధికి సాయిబాబా గుడి వీధిగా నామకరణం చేయుటకు.

18) 20-3/1-6 నుండి 20-3/1-31/2 వరకు గల వీధికి మల్లవరపు వారి వీధిగా నామకరణం చేయుటకు.

19) 20-8-2/9 నుండి 20-8/2-19/బి గల వీధికి శీతేపల్లివారి వీధిగా నామకరణం చేయుటకు.

20) 20-8/2-3 నుండి 20-8-27/సి వరకు గల వీధికి రామదాసువారి వీధిగా నామకరణం చేయుటకు.

21) 20-8/1-7/ఎ నుండి 20-8/1-13 వరకు గల వీధికి గన్నాబత్తుల వారి వీధిగా నామకరణం చేయుటకు.

22) 20-8-5 నుండి 20-8-13 వరకు గల వీధికి కోటవారి వీధిగా నామకరణం చేయుటకు.

23) నూజివీడు మెయిన్ రోడ్డు నుండి రామలింగేశ్వరపేట మెయిన్ రోడ్డు చివర వరకు గల రోడ్డునకు ఎ.వి.ఎస్.ఆర్. వీధిగా నామకరణం చేయుటకు.

24) ఎ.వి.ఎస్.ఆర్.వీధి నుండి శివాలయం వీధి మధ్య గల 20-6-29 నుండి 20-6-31 నెంబర్లతో గల వీధికి మల్లాది వారి వీధిగా నామకరణం చేయుటకు.

25) 20-6-1 నుండి 20-3/2-3/8ఎ వరకు గల వీధికి పింగళి వారి వీధిగా నామకరణం చేయుటకు.

26) 20-6-3/12 నుండి 20-6-3/36 వరకు గల వీధికి దంతులూరి వారి వీధిగా నామకరణం చేయుటకు.

27) 20-6-3/21 నుండి 20-6-3/35 వరకు గల వీధికి అప్పలరాజు వీధిగా నామకరణం చేయుటకు.

28) 20-6-3/12 నుండి 20-6-3/18 వరకు గల వీధికి వెంకటేశ్వర స్వామి వీధిగా నామకరణం చేయుటకు.

29) 20-6-19/3 నుండి 20-3/2-35/1 గల వీధికి శారదా విద్యాలయం వీధిగా నామకరణం చేయుటకు.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290, ది.28.12.07లో ఏ విధమైనటువంటి పేర్లులేని వీధులకు పేర్లు పెట్టు విషయమపై స్థానిక కార్పొరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవ్వరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధి పేర్లు నామకరణం చేయుటపై ఈ క్రింది అంశములను పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది.

1. సదరు వ్యక్తులు విజయవాడ నగర ప్రజలకు చేసిన సేవలు.
2. సదరు వీధి పేర్లుపై ఏమైనా ఫిర్యాదులు స్థానిక ప్రజల నుండి వచ్చినవా అనే అంశము.
3. సదరు కార్పొరేటర్ గారికి ఏదైనా దగ్గర సంబంధం వారితో వున్నదా అనే అంశము.
4. సదరు వీధికి అప్పటికే వీధి పేరు నామకరణం కొరకు గతంలో కౌన్సిల్ వారిచే ఆమోదించబడి నోట్పై చేయబడినదా అనే అంశము.

(ఆర్.సి.జి7-108577/10)

117/117- శ్రీ మల్లాది విష్ణు, M.L.A., విజయవాడ సెంట్రల్ వారు ది.8-4-10 గల లేఖలో తాను 51, 54 మొదలయిన డివిజన్స్‌లో జరిపిన పాద యాత్రలో ముఖ్యంగా రాధానగర్ ఏరియాలో విద్యార్థులు జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయవలసినదిగా కోరివున్నట్లు, రాధానగర్ సంతోషిమాతా గుడి వద్ద ఖాళీ స్థలము వున్నట్లు తెలుపుచూ, తను వైస్-ఛైర్మన్, ఉడా; కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ మరియు ఆయా డివిజన్స్ కార్పొరేటర్స్; స్థలము తనిఖీ చేసినట్లు, సదరు స్థలములో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు నిర్ణయించినట్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ కమిటీ కూడా సదరు స్థలము తనిఖీచేసి ప్లాను రూపొందిస్తున్నట్లు, ఉడా వారు 50 లక్షల రూపాయలు కాలేజీ భవనం కొరకు ఇవ్వడానికి అంగీకరించినట్లు తెలుపుచూ రాధానగర్‌లోని స్థలము కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, రాధానగర్ సంతోషిమాతా గుడి వద్ద విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన షుమారు రెండు ఎకరముల ఖాళీ స్థలము వున్నది. దీన్నిపై కౌన్సిల్ వారు శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు కార్పొరేటర్ గారి ప్రతిపాదనపై నెం.58/301, ది.5-2-2010 గల తీర్మానములో ఆఫీసు రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

కావున రాధానగర్, సంతోషిమాతా గుడి వద్ద వున్న షుమారు రెండు ఎకరములు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము జూనియర్ కాలేజీ ఏర్పాటుకు కేటాయించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-118282/10).

118/118- శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ డివిజన్ కార్పొరేటర్ గారు తన ప్రతిపాదనలో వారి డివిజన్‌లోని వీధికి డోర్ నెం.41-20/2-22/1 నుండి 41-20/2-47 వరకు జొన్నవిత్తుల సూర్యనారాయణ వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.4/22, ది.27-10-2009 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు. ఇందుపై కౌన్సిల్ వారి నెం.290, ది.28-12-2007 గల తీర్మానములో ఆమోదించిన షరతులపై మరియూ సదరు వీధి పేర్లు నామకరణం చేయుటపై ఈ క్రింది అంశములను పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచటమైనది.

1. సదరు వ్యక్తులు విజయవాడ నగర ప్రజలకు చేసిన సేవలు.
2. సదరు వీధి పేర్లుపై ఏమైనా ఫిర్యాదులు స్థానిక ప్రజల నుండి వచ్చినవా అనే అంశము.

3. సదరు కార్పోరేటర్ గారికి ఏదైనా దగ్గర సంబంధం వారితో వున్నదా అనే అంశము.
4. సదరు వీధికి అప్పటికే వీధి పేరు నామకరణం కొరకు గతంలో కౌన్సిల్ వారిచే ఆమోదించబడి నోట్పై చేయబడినదా అనే అంశము.

కావున, ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు ఆమోదించిన విధంగా డోర్ నెం.41-20/2-22/1 నుండి 41-20/2-47 వరకు జొన్నవిత్తుల సూర్యనారాయణ వీధిగా నామకరణముపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి7-118281/10)

119/119- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు శ్రీ సి.యస్.రావు, ఐ.ఎ.ఎస్., (రిటైర్డు) గారిని పే రివిజన్ కమీషనరుగా నియమించినారు. సదరు కమీషనరు వారు చేసిన ప్రతిపాదనలు, సవరణలపై ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.100, తేది: 06-04-2010న ప్రభుత్వం వారు ఉత్తర్వులను జారీ చేయడమైనది ( సదరు జి.ఓ. కాపీ నకళ్ళను జతపర్చడమైనది).

1) ఫిట్మెంట్ బెనిఫిట్గా 39%
2) మినిమమ్ పెన్షన్ నెలకు రూ.3350/-లు చేయుటకు
3) అరియర్సును ఫిబ్రవరి 2010 మరియు మార్చి 2010 వరకు ఏప్రియల్ 2010 పింఛనుతోపాటు మే 2010లో చెల్లించుటకుగాను
4) 75 సంవత్సరములు పైబడిన సర్వీసు పెన్షనర్లకు / కుటుంబ పెన్షనర్లకు అదనముగా పింఛను చెల్లించుటకుగానూ,
5) రివైజ్డ్ కమ్యూటేషన్ టేబులును అమలు చేయుటకుగానూ,
6) పదవీ విరమణ చేసిన వారికి క్వాలిఫైయింగ్ సర్వీసు 3 సంవత్సరముల నుండి 5 సంవత్సరములకు చేయుటకుగాను,
7) సర్వీసు పెన్షనర్లకు / కుటుంబ పెన్షనర్లకు మెడికల్ అలవెన్సు @ రూ.200/-లు ప్రతి నెలకు అదనముగా పింఛనుతోపాటు చెల్లించుటకుగాను,

సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుటకు మరియు అమలుపరచుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.11-117644/2010).

120/120- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు శ్రీ సి.యస్.రావు, ఐ.ఎ.ఎస్., (రిటైర్డు) గారిని పే రివిజన్ కమీషనరుగా నియమించినారు. సదరు కమీషనరు వారు చేసిన ప్రతిపాదనలు, సవరణలపై ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.101, తేది: 06-04-2010 నందు సూచించినట్లు పదవీ విరమణ పారితోషికము రూ.3,50,000/-ల నుండి రూ.7,00,000/-లకు పెంచుతూ తేది: 06-04-2010న జారీ చేయబడిన గవర్నమెంటు వారి ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థలోని పెన్షనర్లకు వర్తింపచేయుటకుగాను మరియు రికార్డు చేయుటకు కౌన్సిల్ వారిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.11-117646/2010).

121/121- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు శ్రీ సి.యస్.రావు, ఐ.ఎ.ఎస్., (రిటైర్డు) గారిని పే రివిజన్ కమీషనరుగా నియమించినారు. సదరు కమీషనరు వారు చేసిన ప్రతిపాదనలు, సవరణలపై ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.102, తేది: 06-04-2010 నందు వంట్టి ఖర్చులు సర్వీసు పెన్షనర్లకు రూ.5,000/-ల నుండి రూ.10,000/-లకు పెంచుతూ మరియు పెన్షనర్ల భార్య/ భర్త పెన్షనరుకన్నా ముందు మరణించిన వారికి కూడా ఈ సదుపాయమును వర్తింపజేయుటకుగాను ఉత్తర్వులు జారీ చేసినారు.

సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ నందు అమలుపరచు నిమిత్తము రికార్డు చేయుటకు కౌన్సిల్ వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.11-117648/2010).

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

122/122- 45వ డివిజన్ మరియు 1, 44, 5, 4 డివిజన్లలోని ప్రజల కుటుంబ సభ్యులు మరణిస్తే మాచవరం డౌన్‌లోని స్మశానం నందు అంత్యక్రియలుచేసి మాచవరం నుండి మధురానగర్‌లోకి వెళ్ళే దారిలో ఉన్న రైవస్ కాలువ ఒడ్డున ఖర్మకాండలు చేసుకుంటున్నారు. పై డివిజన్ల ప్రజలకు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఖర్మల భవనం లేక ఇబ్బంది పడుచున్నారు.

ఇటీవల రైవస్ కాలువ మీద కొత్త బ్రిడ్జి నిర్మిస్తున్నారు. క్రొత్త బ్రిడ్జికి, పాత బ్రిడ్జికి మద్యలో గల కాలువ ఒడ్డున ఇరిగేషన్‌కు చెందిన స్థలంలో పై డివిజన్ ప్రజల సౌకర్యార్థం "ఖర్మల భవనం" నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ డి.వి. రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

123/123- 31వ డివిజన్ పరిధిలోని కలరా హాస్పిటల్ ప్రాంగణములో సర్కిల్-1 కార్యాలయము వెనుక భాగమున శానిటరీ మలేరియా, ఆయుర్వేదిక్ హాస్పిటల్, బిల్ కలెక్టర్ల రూము వున్నది. వీటికి వెనుక పడమర వైపున విశాలమైన స్థలములో రెండు షెడ్డులు, ఒక గది మానసిక వికాస కేంద్రము వారికి, బుద్దిమాంధ్యత గల పిల్లల మానసిక అభివృద్ధికి, నిస్వార్థముగా సేవ చేయు నిమిత్తం నామమాత్రపు అద్దె రేటుతో లీజుకు ఇచ్చియున్నారు. సదరు కార్పోరేషన్ విభాగాలు, మానసిక వికాస కేంద్రము వారు నిర్వహిస్తున్న రేకుల షెడ్డులు, గదులు షుమారు 50 సంవత్సరముల క్రితం నిర్మించబడి వున్నది. కార్పోరేషన్ యొక్క భవిష్యత్ అవసరాల దృష్ట్యా సర్కిల్-1 ఆఫీసు వెనుక గల కలరా హాస్పిటల్ కాంపౌండు నందు విశాలమైన స్థలములో పై తెల్పిన వాటిని తొలగించి అన్ని విధాలుగా ఉపయోగపడే నూతన భవన సముదాయాన్ని నిర్మించుటకుగాను తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

124/124- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట మరియు కంసాలిపేట వాసులకు బస్ సౌకర్యం లేక తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. కావున తక్షణమే బస్ సౌకర్యం కల్గించేందుకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

125/125- కృష్ణలంక ఫైర్ స్టేషన్ సెంటర్‌లో బస్ బే, సబ్-వే నిర్మాణం నిమిత్తం నేషనల్ హైవే అథారిటీ వారి అనుమతి సత్వరం వచ్చేలా చర్యలు చేపట్టాలని, నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మాగంటి వెంకట నరసింహ రావు, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

126/126- లబ్బీపేట పిచ్చియ్య స్ట్రీట్ (డా. వై.వి. రావు హాస్పిటల్ రోడ్డు) చివరన ఉన్న మున్సిపల్ పార్కును ఉదయం సాయంత్రము స్థానికులు మగవారు, ఆడవారు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో Walking Track ను ప్రతి రోజు ఉపయోగించుకొంటున్నారు. సాయంత్రము గం.6.00లు దాటిన తరువాత లైట్లు లేక వాకింగ్‌కి వచ్చే వారికి తీవ్ర ఇబ్బందిగా ఉన్నది. వెంటనే వాకింక్ ట్రాక్‌కు కరెంటు స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయవలయును.

127/127- పెద్ద వర్షము వచ్చినప్పుడు బందరు రోడ్డులోని నీరు పోవుటకు పాత వెంకటేశ్వర థియేటరు ప్రక్క ఆశ్రమం వీధిలో మాంటిస్సోరి మహిళా కాలేజి వెనుక భాగమున ఓపెన్ డ్రైయిన్ తవ్వి సిమెంటుతో బందరు కాలువలో నీరు వెళ్ళుటకు పనిచేసినారు. డ్రైయిన్ పైభాగము ఓపెన్‌గా వుండుట మూలముగా చిన్న పిల్లలు, ముసలి వారు, ఆడవాళ్ళు చీకట్లో లోతుగా వున్న డ్రైయిన్‌లో పడి గాయాలపాలు అవుతున్నారు. లోతు ఎక్కువగా ఉండుట మూలముగా ప్రాణాలు పోయే ప్రమాదమున్నది. కావున, వెంటనే జాప్యములేకుండా డ్రైయిన్ పైభాగాన్ని సిమెంట్ స్లాబులతో మూత వేయవలయును.

128/128- లబ్బీపేట పశువుల ఆసుపత్రి ప్రక్కన సుభాష్ చంద్రబోసు రోడ్డు చివరన ఉన్న బ్రిడ్జి ప్రక్క వున్న ఇరుకు సందులో కరెంటు స్తంభాల నెంబర్లు:154/12 మరియు 154/13. ఆ ఇరుకు సందులో ఒక ఆటోగాని, రిక్షాగాని వెళ్ళుటకు వీలు లేకుండా ఉన్నది. అక్కడ నివసించే ప్రజలకు ఎవరికైనా ఎమర్జెన్సీ హెల్త్ ప్రాబ్లమ్ వస్తే (హార్ట్ ఎటాక్ లాంటివి) చాలా ప్రమాదము. కావున వెంటనే ఆ సందులో వున్న మిగతా స్థంభాలులాగా ఆ బ్రిడ్జిపైన ఒక ప్రక్కగా స్తంభాలను జరిపించవలయును.

శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

129/129- 55-57 డివిజన్లు ప్రకాష్ నగర్ సెంటర్ నందు నగరపాలక సంస్థ నిర్వహణలో యూరినల్స్- సులభా కాంప్లెక్సు ఏర్పాటు చేసిన పరిసర ప్రాంత ప్రజలకు చాలా సౌకర్యంగా ఉండును. సదరు ప్రాంతం వ్యాపార అభివృద్ధిచెంది నిత్యం ప్రజలు రద్దీగా వుండుట వలన వారికి ప్రయోజనకరంగా వుండును.

శ్రీమతి సుకమంచి శైలజ, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

130/130- విజయవాడ నగరపాలక సంస్థలో గత 18 నుండి 22 సంవత్సరములుగా (డి.25-11-1993నకు ముందుగా విధులలోనికి తీసుకొనబడినారు) వివిధ విద్యార్హతలు కల్గియుండి, వివిధ క్యాడర్స్ నందు పనిచేస్తున్న NMRలకు ప్రభుత్వం వారు జి.ఓ.యం.యస్. నెం.823, తేది: 28-11-2008 ద్వారా మినిమమ్ టైమ్ స్కేలు శాంక్షన్ చేసినది.

గౌ. ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వారు ఫిబ్రవరి, 2010న "గతములో చేసిన కౌన్సిల్ తీర్మానములను దృష్టినందుకొని NMR సర్వీసులను రెగ్యులరైజ్ చేయవలసినదిగా తీర్పునిచ్చింది".

ఇందుపై తెలియజేయునది జి.ఓ.యం.యస్. నెం.366 MA, తేది:17-4-1982 ప్రకారం జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ వరకు నియమించు అధికారము కమీషనరు గారికి వున్నందున, షుమారు 600 ఖాళీలు నగరపాలక సంస్థలో వున్నందున, APAT తీర్పు ప్రకారం మరియు గతములో కౌన్సిల్ చేసిన తీర్మానముల ప్రకారం టైమ్ స్కేలు ఎంప్లాయీస్‌ను వారి వారి విద్యార్హతల ఆధారంగా సంబంధిత పోస్టులలో కమీషనరు గారే వీరిని రెగ్యులరైజ్ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

131/131- శ్రీ ఐ. శ్రీనివాస రావు, యస్.జి.టి., బాపట్ల మండలము నర్సాయిపాలెం SPA ఎయిడెడ్ హైస్కూలు నందు పనిచేయుచున్నాననియు, తన భార్య స్పైనల్ కార్డు వ్యాధితో బాధపడుచున్నదన్న కారణముగా ఆమెను గ్లోబల్ హాస్పిటల్, విజయవాడ నందు చేర్పించి చికిత్స చేయించుచున్నామని, ఆమెను చూచుటకు ఆమె వైపుగాని, నా వైపుగాని ఎవరూ బంధువులు లేని కారణముగా అన్నియు నేనే చూచుకొనవలసి వస్తుందనియూ తెలియజేయుచూ తన యొక్క ఉపాధ్యాయ సర్వీసులను విజయవాడ నగరపాలక సంస్థ స్కూలునకు బదిలీ చేయవలసినదిగా కోరినారు.

సదరు అర్జీని తగు చర్యల నిమిత్తము కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారికి పంపడమైనది. కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి Rc.179182/2009, dated: 18-3-2010 గల లేఖ యందు శ్రీ ఐ.శ్రీనివాస రావు, యస్.జి.టి., గారి ఉపాధ్యాయ సర్వీసెస్‌ను ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ నుండి విజయవాడ నగరపాలక సంస్థ స్కూలునకు బదిలీ చేయుటకు ఎటువంటి అభ్యంతరము లేదని, యస్.జి.టి., పోస్టుల ఖాళీ వివరములతో తీర్మానము కాపీ పంపించవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు 189 యస్.జి.టి., పోస్టులు ఖాళీలు వున్నవి. దానిలో DSC 2008కి డిసెంబరు 2008 నాటికి యున్న 181 పోస్టులు నోటిఫై చేయడమైనది. సదరు 181 పోస్టుల నియామకమునకుగాను ప్రభుత్వము వారు తగిన చర్యలు తీసుకొనబడుచున్నవి. 2009, 2010 సంవత్సరముల యందు పదవీ విరమణ వలన అదనముగా 8 ఖాళీలు ఏర్పడినవి.

కావున శ్రీ ఐ. శ్రీనివాస రావు, యస్.జి.టి., గారి యొక్క ఉపాధ్యాయ సర్వీసెస్‌ను వారు కోరిన ప్రకారము ఎయిడెడ్ మేనేజ్‌మెంటు నుండి విజయవాడ నగరపాలక సంస్థనకు బదిలీ చేయుటకు ఎటువంటి అభ్యంతరము లేదనియు వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.K2-141039 / 2009).

132/132- విజయవాడ నగరపాలక సంస్థ వారు JNNURM ప్రాజెక్టు క్రింద మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, BSUP హౌసింగ్, BRTS మొదలైన ప్రాజెక్ట్ వర్క్స్ మరియు GIS మొదలయిన వర్క్స్ చేపట్టబడినవి. సదరు ప్రాజెక్టుకుగాను ఇంజనీరింగ్, ప్లానింగ్ ఇతర శాఖలకు అదనపు సిబ్బంది మంజూరు అయినందున ప్రస్తుతం వున్న ఆఫీసు బ్లాకులు, గదులు, ఛాంబర్స్ సరిపోనందున, ప్రస్తుతం వున్న ఆఫీసునకు అదనపు సౌకర్యాలు, కొన్ని బ్లాకుల భాగాలు తొలగించి కొత్తగా కొన్ని అదనపు బ్లాకులు నిర్మించుటకు దీనికి అగు ఖర్చు ఎస్టిమేషన్స్ వేయుటకు ఆర్కిటెక్చరల్ మరియు ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్స్ నుండి E.O.I. లను ఆహ్వానించడమైనది.

నగరపాలక సంస్థ ఆహ్వానించిన EOI లకు ఈ క్రింద తెలిపిన సంస్థల వారు బిడ్స్ సమర్పించియున్నారు.

1. M/s. A.B. Associates, Hyderabad,
2. M/s. Ibros Architects Pvt. Ltd., Hyderabad,
3. M/s. J.S.K.M. Architecture, Engineering Interiors, Hyderabad

పై మూడు సంస్థలలో M/s. J.S.K.M. Architecture, Engineering Interiors, Hyderabad వారు రూ.5,000/-లు డి.డి సమర్పించియుండలేదు. మిగిలిన రెండు సంస్థల టెక్నికల్ ఎవాల్యుయేషన్స్‌ను నగరపాలక సంస్థ, H.O.D.ల కమిటీ స్క్రూటినీ

చేసి M/s. A.B. Associates, Hyderabad బిడ్డు తిరస్కరించడమైనది. M/s. Ibros Architects Pvt. Ltd., Hyderabad సంస్థ వారితో కమిటీ సంప్రదింపులు జరిపి 4 శాతం కన్సల్టెన్సీ ఫీజుకి అంగీకరించినందున వర్క్ ఆర్డర్ జారీ చేయడమైనది.

M/s. Ibros Architects Pvt. Ltd., Hyderabad సంస్థ వారు నగరపాలక సంస్థ ప్రస్తుతం వున్న ఆఫీసును ఆధునీకరణ చేయుట, కొన్ని బ్లాకులు తొలగించి కొత్తగా కొన్ని బ్లాకులు నిర్మించుటకుగాను మొత్తం 8 ఫేజులుగా సదరు వర్క్ చేపట్టుటకు గాను ఎస్టిమేషన్ రూ.30 కోట్లకు రూపొందించి పంపియున్నారు.

ఇందుపై ముందుగా మొదటి ఫేజు క్రింద సౌత్ వెస్ట్ బ్లాక్ నిర్మాణం కొరకు అంచనా రూ.340.00 లక్షలకు వేయబడినది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ ప్రస్తుత కార్యాలయం ఆధునీకరణ చేయుట, కొత్తగా కొన్ని అదనపు బ్లాకులు నిర్మించుట, ఆర్కిటెక్చరల్ మరియు ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ క్రింద M/s. Ibros Architects Pvt. Ltd., Hyderabad వారికి అప్పగించిన వర్క్ ఆర్డరు ఆమోదించుట, M/s. Ibros Architects Pvt. Ltd., Hyderabad సంస్థ వారు మొదటి ఫేజు క్రింద సమర్పించిన రూ.340.00 లక్షల అంచనా వ్యయం ఆమోదించుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి1-127274/2009)

133/133- నగరపాలక సంస్థ ఇంద్రకీలాద్రి కొండ ప్రాంతము అర్జున వీధి (గోసాల) నుండి ఈద్గా మహల్ రోడ్డును కలుపుతూ టన్నెల్ రోడ్డు వరకు బ్రాహ్మణ వీధికి, కె.టి. రోడ్డుకు సమాంతరముగా కొండ ప్రాంతములో రోడ్డు నిర్మాణము చేయుటకు ప్రతిపాదన పరిశీలించి నివేదిక నీయవలసినదిగా చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ వారిని కోరగా వారు ది.14-04-2010న సదరు ప్రతిపాదనపై పరిశీలన జరిపి ప్రాథమిక నివేదిక ఇచ్చియున్నారు.

సదరు ప్రాథమిక నివేదిక నందు ప్రతిపాదిత రోడ్డు నిర్మాణమునకు తెలప్రోలు రాజా హై స్కూలు దగ్గర, రోడ్డు క్రిందకు దించి కె.టి. రోడ్డుకు కలుపుటకు అనుకూలముగా లేదని తెలిపియున్నారు. అందుపై అర్జున్ వీధి నుండి తిన్నగా ఈద్గా మహల్ రోడ్డును కలుపుతూ టన్నెల్ రోడ్డు వరకు చేపట్టుటకు అనుకూలమని తెలిపినారు.

అనగా అర్జున్ వీధి (గోసాల) నుండి ఈద్గా మహల్ రోడ్డును కలుపుతూ టన్నెల్ రోడ్డు వరకు బ్రాహ్మణ వీధికి, కె.టి. రోడ్డుకు సమాంతరముగా కొండ ప్రాంతములో అవసరమగు ప్రదేశములలో వంతెనలు నిర్మించి రోడ్డు నిర్మాణము చేయుటకు ప్రతిపాదన అనుకూలమని తెలిపినారు. దీనికి సంబంధించి సమగ్ర సర్వే (DPR) నిర్వహించిన పిదప సదరు రోడ్డు నిర్మాణము చేపట్టుటకు ఖచ్చితమైన అంచనా విలువ తెలిపెదమనినారు. అందుపై సదరు పనిని చేపట్టుటకు తగు చర్యలు తీసుకొను నిమిత్తము ప్రాథమిక అంచనా ప్రకారము రూ.20 కోట్లు మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది. సదరు మొత్తమును JNNURM-BSUP పథకము క్రింద జి.ఓ. ఆర్.టి. నెం.152, తేది. 31-01-2008 నందు మంజూరు కాబడిన రూ.190.88 కోట్ల నుండి ఖర్చు చేయవచ్చును. (ఆర్.సి.ఇ6-119188/2010).

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

* * *

134/134- ఉడా వారు పాయకాపురంలోని ఆర్. ఎస్. నెంబర్లు: 14,16,17,20,21,26,27,29,30,32, 33,36 మొదలయిన వాటిల్లో మొత్తం 34 ఎకరములలో ఎల్.పి. నెం.37/93 ద్వారా లే-అవుట్ వేసియున్నారు.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 24వ డివిజన్ కార్పోరేటర్ గారు ఉడా కాలనీని విజయవాడ నగరపాలక సంస్థలో విలీనం చేసుకొనుటకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ఉడా కాలనీలో లే-అవుట్ రూల్స్ ప్రకారం మౌలిక సదుపాయాలు కల్పించి విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించవలసినదిగా ది.12-1-05న లేఖ వ్రాయడమైనది. తిరిగి శ్రీమతి ఎం.సత్యవతి, 58వ డివిజన్ కార్పోరేటరు గారు ఉడా కాలనీ, విజయవాడ నగరపాలక సంస్థలో విలీనం చేయవలసినదిగా ప్రతిపాదించగా కౌన్సిల్ వారు నెం.282, ది.27-10-05న ఆఫీసు రిమార్కులు కోరియున్నారు. దీనిపై లే-అవుట్ రూల్స్ ప్రకారం కనీస సదుపాయాలు కల్పించిన తదుపరి ఉడా కాలనీని విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించవలసినదిగా ఉడా వారిని కోరినప్పటికీ వారి నుండి జవాబు వచ్చియుండలేదని తెలుపుచూ కౌన్సిల్ వారి ముందుంచగా కౌన్సిల్ వారు నెం.747, ది.29-12-05న గల తీర్మానంలో రికార్డు చేయడమైనదని తీర్మానించియున్నారు.

ఆ తదుపరి ఉపాధ్యక్షులు, ఉడా వారు నెం.ఎ1/208/05, ది.23-2-07న గల లేఖలో ఉడా కాలనీలోని 50,118 అడుగుల పొడవు రోడ్లు మరియు 18 విభాగములతో 46,642.04 చ.గ.ల (9.63 ఎకరములు) విస్తీర్ణము గల లే-అవుట్ రిజర్వుడు ఖాళీ స్థలములను స్వాధీనము చేసుకొనవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ది.11-5-07 గల లేఖలో ఉడా కాలనీలో రోడ్లు, డ్రైయిన్స్, వాటర్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైయినేజి మొదలయిన సదుపాయాలు సక్రమంగా లేనందున, సదరు కనీస సదుపాయాలు కల్పించుటకు నగరపాలక సంస్థకు కోట్ల రూపాయలు ఖర్చు అగునని, నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగం వారిచే ఎస్టిమేషన్ వేసిన తదుపరి కనీన సదుపాయాలకు అగు ఖర్చు తెలుపుచూ కాలనీ నిర్వహణ కొరకు తీసుకొనుటకు నిర్ణయించబడునని తెలియచేయడమైనది. ది.24-10-08, నెం.316 గల కౌన్సిల్ తీర్మానంలో ఉడా కాలనీ విలీనానికి ఆమోదం తెలుపుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 గారు నెం.E11-519/05, Dt.10-3-10 గల నోటులో ఉడా కాలనీలో కనీస సదుపాయాలు అనగా రోడ్లు, డ్రైయిన్స్, ఖాళీ స్థలములకు ప్రహరీ గోడలు, నీటి సదుపాయం, U.G.D., వీధి లైట్లు మొదలయిన వాటికి మొత్తం రూ.3,588.50 లక్షలు ఖర్చు అగునని అంచనా వేసియున్నారు.

ఉడా కాలనీ యందలి రోడ్లు మరియు లే-అవుట్ రిజర్వుడ్ ఖాళీ స్థలములు స్వాధీనము చేసుకొను విషయమై కౌన్సిల్ వారి నిర్ణయము కోరడమైనది.

(ఆర్.సి.జి1-11723/05)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.16-04-2010 శుక్రవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిఫ్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ కలపాల అంబేద్కర్
4. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
5. శ్రీమతి నల్లూరు ఉషారాణి
6. శ్రీమతి కోనేరు రమాదేవి
7. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
8. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
9. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
10. శ్రీమతి కోగంటి విమల కుమారి
11. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
12. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
13. శ్రీమతి కాజ సరోజ
14. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
15. శ్రీ అడపా శేషగిరి
16. శ్రీ కోరాడ రామ్మోహన రావు
17. శ్రీ బుద్దా జగన్నాధం
18. శ్రీ యలకల చలపతి రావు
19. శ్రీ ఖాధర్
20. శ్రీ పత్తి నాగేశ్వర రావు
21. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
22. శ్రీ తాజ్‌నోత్ దాసు
23. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
24. శ్రీమతి కోళ్ళ సుధారాణి
25. శ్రీ షేక్ కరీముల్లా
26. శ్రీమతి సుఖమంచి శైలజ
27. శ్రీమతి చిలకా సలోమి
28. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
29. శ్రీ బోయి సత్యబాబు
30. శ్రీ మహదేవు అప్పాజీ రావు
31. శ్రీ నూకల నాగేశ్వర రావు
32. శ్రీమతి మల్లిక బేగం
33. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
34. శ్రీ కునుకు రాజశేఖర్
35. శ్రీమతి వీరమాచినేని లలిత
36. శ్రీ యాదల శ్రీనివాస రావు
37. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
38. శ్రీ సామంతపూడి నరసరాజు
39. శ్రీ మీసాల రాజేశ్వర రావు
40. శ్రీ దోనేపూడి శంకర రావు
41. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
42. శ్రీ ఎరుబోతు రమణా రావు
43. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
44. శ్రీ గోగుల రమణా రావు
45. శ్రీ చిగురుపాటి బాబూరావు
46. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
47. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
48. శ్రీమతి మురిపాల సత్యవతి
49. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u>:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

1. శ్రీ సంపర రామ్మోహన రావు
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీమతి కడియం చారమ్మ
4. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

<u>సంతాప తీర్మానము</u> :-

రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు, దళిత నాయకుడు, భూపోరాట యోధుడు, కృష్ణా జిల్లా వాస్తవ్యుడు, మూడు దశాబ్దాలపాటు రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించిన డా. కోనేరు రంగారావు గారు ది.15-03-2010న మృతి రాష్ట్ర రాజకీయాలకు మరియు కృష్ణా జిల్లాకు తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

***

| | | |
|---|---|---|
| 1/1 | -- | ధృవపర్చటమైనది |
| 2/2 | -- | ప్రశ్నలు - జవాబులు |
| 3/3 | -- | సదరు స్థలం ఖరీదైన రూ.1,28,52,000/- లును నగరపాలక సంస్థ వారి యొక్క వాడకమునకు సంబంధించిన ఎలక్ట్రికల్ బిల్లులలో మినహాయింపు చేయు షరతుపై A.P. Transco వారికి స్థలము కేటాయించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 4/4 | -- | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటి వారి తీర్మానములను ఆమోదించుతూ సదరు వీధులను గతంలో కౌన్సిల్ ఆమోదంతో పేర్లు నిర్ణయించిన యెడల, రికార్డులను పరిశీలించి మరియు స్థానిక ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చిన యెడల వాటిని మినహాయించి మిగిలిన వాటికి తక్షణమే బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది |
| 5/5 | -- | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటి వారి తీర్మానమును ఆమోదించుతూ, తక్షణమే బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6/6 | -- | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటి వారి తీర్మానమును ఆమోదించుతూ, తక్షణమే బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7/7 to 10/10 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 11/11 & 12/12 | -- | జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన విగ్రహ కమిటి ఆమోదమునకు లోబడి అనుమతి మంజూరు చేయడమైనది. |
| 13/13 | -- | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది |
| 14/14 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 15/15 | -- | అధికారుల ఆదేశముల మేరకు ఎజెండా నుండి మినహాయించడమైనది. (ఎర్రాటా జారీ చేయడమైనది) |
| 16/16 | -- | BC ఐక్య వేదిక భవనం నిర్మాణం కొరకు రైవస్ కాలువ గట్టున N.T.S. No.979 పార్ట్, బ్లాకు నెం.32 లో 423.34 చ.గ.ల స్థలం మరియు N.T.S.No.1013/A Block No.34, రెవిన్యూ వార్డ్ నెం.8లో 576.66 చ.గ.ల స్థలము అనగా మొత్తం 1000 చ.గ. ల స్థలమును కేటాయించటకు N.O.C. ఇచ్చుటకు అభ్యంతరం లేదని తీర్మానించడమైనది |
| 17/17 | -- | సదరు కళ్యాణ మండపం నిర్మాణమును ఆమోదిస్తూ నిర్మాణ, నిర్వహణ కమిటిని ఏర్పాటు చేయవలసినదిగాను, సదరు కమిటీలో వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులతో పాటు గౌ. మేయర్ గారు, కమీషనర్ గారు, డిప్యూటి మేయర్ గారు, స్థానిక కార్పొరేటర్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను నియమించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 18/18 | -- | ఆఫీసు వారు క్రొత్తగా చూపించిన డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సుల పట్టికలో కొన్ని చేర్పులు మార్పులు చేస్తూ ఆమోదించడమైనది.<br>No. 3 లో : SC, ST, B.C, మైనారిటీలు మరియు స్వచ్ఛంధ సేవా సంస్థల హాస్టల్స్ మరియు బోర్డింగ్‌లకు మినహాయించవలెను.<br>No. 4 లో, No. 5 లో, No. 6 లో } ఆఫీసు వారు సూచించిన రేట్లలో 50% తగ్గించి అమలుపరచుటకు.<br>No.12 లో : ఆస్ట్రాలజీ కంప్యూటర్స్ మరియు షోరూమ్ కలిగివున్న యెడల మాత్రమే ట్రేడ్ ఫీజు వసూలు చేయవలయును.<br>No.21 లో : గతంలో వున్న డి అండ్ ఓ ట్రేడ్ ఫీజు మాత్రమే వసూలు చేయవలయును.<br>No.23 లో : ఆఫీసు వారు సూచించిన రేట్లలో 25% తగ్గించి అమలుపరచుటకు తీర్మానించడమైనది.<br>No.25 లో : గతంలో వున్న డి అండ్ ఓ ట్రేడ్ ఫీజు మాత్రమే వసూలు చేయవలయును. మిగతా ట్రేడ్‌ల యొక్క లైసెన్సు ఫీజులను ఏ విధమైన రివిజన్ లేకుండా ప్రస్తుతం కొనసాగుతున్న రేట్లనే కొనసాగించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 19/19 & 20/20 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 21/21 | -- | వాయిదా వేయడమైనది |
| 22/22 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 23/23 | -- | మొదటి తప్పుగా భావించుతూ ఆఫీసు వారు విధించిన శిక్షను రద్దుపరచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 24/24 | -- | రికార్డు చేయుచూ వీరి యొక్క సర్వీసును రెగ్యులరైజ్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |

| | | |
|---|---|---|
| 25/25 | -- | జిల్లా గ్రంధాలయ సంస్థకు విజయవాడ నగర ప్రజల నుండి వసూలు చేస్తున్న ఆస్థి పన్నులో రూపాయికి 8 పైసలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు నెం.68 ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తేది.12-9-2007ను పునఃపరిశీలించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.<br><u>కారణాలు:</u>1. జిల్లా గ్రంధాలయ సంస్థ వారు నగరములో గ్రంధాలయాలను ఏర్పాటులో ఏ విధమైన చర్యలు తీసుకోవడంలేదు.<br>2. ఉన్న ఒకటి రెండు గ్రంధాలయాలు, నిర్వహణ లోపాల వలన ప్రజలకు ఏ విధమైన ఉపయోగం లేదు.<br>3. విజయవాడ నగరపాలక సంస్థ తమ స్వంత నిధులు వెచ్చించి ప్రతి డివిజనులో<br>రీడింగ్ రూములు, గ్రంధాలయాలు నిర్వహించుచున్నది.<br>4. నగరం నడిబొడ్డున బుక్ ఫెస్టివల్ కమిటీ వారితో కలసి రిఫరెన్సీ లైబ్రరీని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుచున్నది.<br>5. గ్రంధాలయాల ఆధునీకరణకు కార్పొరేషన్ నిధులతో చర్యలు చేపట్టుటకు కార్పొరేషన్ ప్రణాళిక రూపొందించటం జరుగుచున్నది.<br>కావున ఆస్థి పన్నులో వసూలు చేస్తున్న గ్రంధాలయ సెస్సు కార్పొరేషన్‌కే చెందే విధముగా తగు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 26/26 & 27/27 | -- | రికార్డు చేయుచూ అమలు పరచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 28/28 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 29/29, 41/41 & 108/108 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 30/30` | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 31/31 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 32/32 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 33/33 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 34/34 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 35/35 & 81/81 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 36/36 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 37/37 | -- | తీర్మానం నెం.288 తేది.28-12-2007 లో కౌన్సిల్ సమావేశం నందు ఆమోదించడమైనది |
| 38/38 | -- | అర్హత కలిగిన లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 39/39 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 40/40 | -- | ప్రతిపాదన ఆమోదించుచూ A.P.S.R.T.C. వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 42/42 to 46/46 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 47/47 & 48/48 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 49/49 & 50/50 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 51/51 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 52/52 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 53/53 | -- | ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది |
| 54/54 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 55/55 | -- | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది |
| 56/56 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |

57/57 -- పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.17-04-2010 శనివారము ఉదయం గం.10.30 ని.లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షులవారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

***

వాయిదా అనంతరము ది.17-04-2010 శనివారము ఉదయం గం.10.30 ని.లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ కలపాల అంబేద్కర్
4. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
5. శ్రీమతి తాడి శకుంతల
6. శ్రీమతి నల్లూరు ఉషారాణి
7. శ్రీమతి కోనేరు రమాదేవి
8. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
9. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
10. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
11. శ్రీమతి కోగంటి విమల కుమారి
12. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
13. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
14. శ్రీమతి కాజ సరోజ
15. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
16. శ్రీ అడపా శేషగిరి
17. శ్రీ కోరాడ రామ్మోహన రావు
18. శ్రీ బుద్దా జగన్నాధం
19. శ్రీ యలకల చలపతి రావు
20. శ్రీ ఖాధర్
21. శ్రీ పత్తి నాగేశ్వర రావు
22. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
23. శ్రీ తాజ్‌నోత్ దాసు
24. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
25. శ్రీ షేక్ కరీముల్లా
26. శ్రీమతి సుఖమంచి శైలజ
27. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
28. శ్రీ బోయి సత్యబాబు
29. శ్రీ మహాదేవు అప్పాజీ రావు
30. శ్రీ నూకల నాగేశ్వర రావు
31. శ్రీమతి మల్లిక బేగం
32. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
33. శ్రీ కునుకు రాజశేఖర్
34. శ్రీమతి వీరమాచినేని లలిత
35. శ్రీ యాదల శ్రీనివాస రావు
36. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
37. శ్రీ సామంతపూడి నరసరాజు
38. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
39. శ్రీ మీసాల రాజేశ్వర రావు
40. శ్రీ దోనేపూడి శంకర రావు
41. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
42. శ్రీ ఎరుబోతు రమణా రావు
43. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
44. శ్రీ గోగుల రమణా రావు
45. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
46. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
47. శ్రీమతి మురిపాల సత్యవతి
48. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

1. శ్రీమతి కడియం చారమ్మ
2. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

58/58 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

59/59 -- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

60/60 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

61/61 -- నిబంధనలు ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

62/62 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

63/63 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

64/64 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

65/65 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

66/66 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

| | | |
|---|---|---|
| 67/67 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 68/68 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 69/69 | -- | ప్రతిపాదన ఆమోదించుతూ, మంచినీటి సరఫరాకు ఆక్వా గార్డ్ బిగించుటకు దాతలు, స్వచ్ఛంధ సేవా సంస్థల సహకారంతో చేపట్టుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది |
| 70/70 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 71/71 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 72/72 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 73/73 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 74/74 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 75/75 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 76/76 & 89/89 | -- | SC, ST, BC, మైనారిటీలకు రూ 25/- లకే UGD కనెక్షన్ ఇచ్చుచున్నట్లే రు.24,000/-లు సంవత్సరాదాయం కలిగి వున్న అన్ని వర్గాల పేద ప్రజలకు కూడా రు.25/-లకే UGD కనెక్షన్ ఇచ్చుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 77/77 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 78/78 & 86/86 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 79/79 | -- | నిరాకరించడమైనది |
| 80/80 | -- | నిరాకరించడమైనది |
| 81/81 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 82/82 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 83/83 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 84/84 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 85/85 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 86/86 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 87/87 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 88/88 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 90/90 | -- | ప్రతిపాదన ఆమోదించుతూ, రాజీవ్ విద్యా మిషన్ ద్వారా గదులు నిర్మాణం చేయుటకు ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 91/91 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 92/92 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 93/93 | -- | నిబంధనలు ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 94/94 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 95/95 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 96/96 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 97/97 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 98/98 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 99/99 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 100/100 | -- | ప్రతిపాదన ఆమోదించుతూ రాజీవ్ విద్యా మిషన్ ద్వారా తరగతి గదులు నిర్మాణం చేయుటకు ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 101/101 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 102/102 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 103/103 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 104/104 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 105/105 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 106/106 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 107/107 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 109/109 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది |
| 110/110 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |

111/111 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

112/112 -- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

113/113 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

114/114 -- రైతు బజారు ఏర్పాటుకు అంగీకరిస్తూ ఇందు నిమిత్తము అనువైన స్థలమును సూచిస్తూ తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

115/115 -- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

116/116 -- ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటి వారి తీర్మానములను ఆమోదించుతూ సదరు వీధులను గతంలో కౌన్సిల్ ఆమోదంతో పేర్లు నిర్ణయించిన యెడల, రికార్డులను పరిశీలించి వాటిని మినహాయించి మిగిలిన వాటికి తక్షణమే బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది

117/117 -- రాధానగర్ నందు ప్రభుత్వ జూనియర్ కాలేజి ఏర్పాటునకు రెండు ఎకరముల స్థలమును కేటాయించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

118/118 -- ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటి వారి తీర్మానమును ఆమోదించుతూ, తక్షణమే బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

119/119 -- రికార్డు చేయడమైనది

120/120 -- రికార్డు చేయడమైనది

121/121 -- రికార్డు చేయడమైనది

122/122 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

123/123 -- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

124/124 -- ప్రతిపాదన ఆమోదించుతూ A.P.S.R.T.C. వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

125/125 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

126/126 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

127/127 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

128/128 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

129/129 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

130/130 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

131/131 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది

132/132 -- ఈ అంశమునకు సంబంధించి నగరపాలక సంస్థ కార్యాలయములో కొంత అదనపు వసతి మరియు కార్యాలయము ఆధునీకరణకు డిజైన్స్ మరియు అంచనాలు తయారు చేయించి కౌన్సిల్ ముందుంచవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది.

133/133 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది

134/134 -- ఉడా వారు పాయకాపురంలోని R.S.No.14, 16, 17, 20, 21, 26, 27, 29, 30, 32, 33, 36, మొదలగు వాటిల్లో మొత్తం 34 ఎకరములలో LP No.37/93 ద్వారా ఏర్పాటైన ఉడా కాలనీని నగరపాలక సంస్థ స్వాధీనపరచుటకు నిర్ణయిస్తూ, రోడ్లు, ఖాళీ స్థలములు స్వాధీనపరచుకొన వలసినదిగా కమీషనర్ గారిని కోరచూ, సదరు ప్రాంతములో జరుగు అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా చేపట్టుటకు అందుకు అగు వ్యయం వెచ్చించే విషయములో కమీషనరు, నగరపాలక సంస్థ, ఉడా వైస్ ఛైర్మన్ కలసి సంప్రదింపుల ద్వారా కార్యాచరణ రూపొందించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ. మేయరు గారు రాత్రి గం.7.20 ని.లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./- డి.ఐజక్ బాబు,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- యం.వి.రత్నబిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థ,
తేది: 15-04-2010.

## "ఎర్రాట"

ది.16-04-2010 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగబోవు "సాధారణ సర్వ సభ్య సమావేశము" ఎజెండా నందలి 4 అంశములను ఈ క్రింది విధముగా సవరించడమైనది :

(1) 14/14వ మరియు 15/15వ అంశములు రెండూ ఒకే విషయమునకు సంబంధించినవి. కావున, 15/15వ అంశమును ఎజెండా నుండి మినహాయిస్తూ చదువుకొనవలసినదిగా కోరడమైనది.

(2) 22/22వ అంశము నందలి రెండవ పేరా నందు సదరు పోస్టులకు కావలసిన అర్హతలలో ఐటమ్ నెం.1 "విద్యార్హతలు:- ప్రభుత్వము గుర్తింపు పొందిన యూనివర్శిటీ / డీమ్డ్ యూనివర్శిటీ నుంచి పొందిన బైలాజికల్ సైన్సు నందు పొందిన డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలు కలిగివుండాలి" అనే అంశమును ఎజెండా నుండి మినహాయిస్తూ చదువుకొనవలసినదిగా కోరడమైనది.

(3) 99/99వ అంశమును శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనగా చదువుకొనవలెను.

(4) 111/111వ అంశము నందలి రెండవ పేరాను మినహాయిస్తూ చదువుకొనవలసినదిగా కోరడమైనది.

సదరు పై తెల్పిన 4 సవరణలను గౌరవ మేయరు గారిని, డిప్యూటీ మేయరు గారిని మరియు అందరు గౌరవ సభ్యులను గమనించవలసినదిగా ప్రార్థించడమైనది.

సెక్రటరీ, 15/4/10
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:- కో-ఆప్టెడ్ మెంబర్లకు.
,, గౌరవ మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, కమీషనరు గారికి.